స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ. 98

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

నంపుటి: 14 సంచిక: 96 : : హైదరాబాద్, శుక్రవారం 14 - 4 - 1961 : : 4 పేజీలు 7 నయాపైసలు

జోషి హత్యకేసు సందర్భంగా 4 గురిఅరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 13

రికాబ్‌గంజ్ లోని సిటిజన్సు క్లబ్ యజమాని శ్రీ జోషి హత్య సందర్భంలో పోలీసులు యిప్పటివరకు నలుగురిని విచారణలోకి తీసుకోవటం జరిగింది. ఈకేసు విషయములో అరెస్టయిన నలుగురి పేర్లు మొయిన్, కాజిం, జంహాగీర్, చొట్టు. యింకా మరికొందరిని ఈకేసు విషయంలో పోలీసులు పట్టుకోవలసివున్నది. పోలీసు దర్యాప్తు చురుకుగా సాగుచున్నది.

స్టేట్ బ్యాంకు గుమాస్తా గాయపడిన విచిత్ర సంఘటన

హైదరాబాద్, ఏప్రిల్ 13; గన్‌ఫౌండ్రీలోని హైదరాబాద్ స్టేట్ బ్యాంకులో గుమాస్తా అహ్మద్‌కరీం తనసెవరో వెనుకనుండి కత్తితోపొడిచారని అకస్మాత్తుగా కేకలువేశాడు. దానితో ఉద్యోగులందరూ భయసంభ్రమాలతో గందరగోళపడ్డారు. వెనుకనుండి ఎవరో తన గుండెపైభాగాన గాయపరిచారని అతడేపోలీసుమాటలుప్రారంభించాడు. వెన్నుమీద చూస్తే చర్మం చీరుకుపోయిన రెండు గాట్లు పొడుగ్గా కనిపించాయి. అతనిని వెంటనే ఆసుపత్రిలో చేర్చారు. పోలీసులు యీవిచిత్ర సంఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

జలియన్‌వాలాబాగ్ మృతవీరుల స్మారకచిహ్నం ఆవిష్కరణ

స్వాతంత్ర్య సాధనలోవలె పరిరక్షణకు కూడా ఐక్యత అవసరమని రాష్ట్రపతి ఉద్ఘాటన

దేశసమైక్యతకిది ఉద్బోధకమనీ పాకిస్థానీలకు కూడా సమాదరణీయమనీ నెహ్రూ

అమృత్‌సర్, ఏప్రిల్ 13

సరిగా 42 సంవత్సరాల క్రితం 1919లో ఏప్రిల్ 13ననే జనరల్ డయ్యర్ తుపాకిగుండ్ల వర్షానికి గురై 379 మంది హతమారిన జలియన్ వాలాబాగ్‌లో యీ ఉదయం రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ "స్వాతంత్ర్యజ్వాల" అని పేరొడిన మృతవీరుల స్మారక చిహ్నాన్ని ఆవిష్కరించారు అప్పటి కాల్పులకు భయపడి పారిపోతూ ఆ గందరగోళంలో అక్కడి బావిలోపడి మరణించిన 120 మందిపట్ల శ్రద్ధాంజలి పూర్వకంగా ఆబావివద్ద రాష్ట్రపతి, ప్రధాని నెహ్రూ పుష్పమాలలుంచారు

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ జలియన్ వాలాబాగ్ స్మారకచిహ్న సంఘాధ్యక్షుడు ప్రధాని నెహ్రూలు యీ ఉదయం వానకురిసి నేలంతా బురదగా ఉన్నప్పటికీ ఆ బురదలోనే నడిచివానలోతడిసి వెళ్ళి "వీరకూపం" వద్దకుచేరి పుష్పమాలలుంచారు.

జలియన్ వాలాబాగ్ మృతవీరుల స్మారక చిహ్నం 45 అడుగుల ఎత్తుగల స్తంభం. ఎర్రరాతితో కట్టిన యీ స్మారకచిహ్నం నిమిత్తం 9 25 లక్షలు ఖర్చుచేయబడింది. అమెరికన్ శిల్పి.పోల్క్, భారతశిల్పి శ్రీటి.ఆర్. మెహెంద్రులు యీ స్మారక చిహ్నానికి నమూనాలు తయారుచేశారు.

మృతవీరుల భార్యలు, వారసులు నేటి ఆవిష్కరణోత్సవానికి హాజరయ్యారు.

2400 చదరపు గజాల విస్తీర్ణమున్న యీ జలియన్ వాలాబాగ్‌లో అప్పుడు డయ్యరుదళం కాపాడిన తుపాకీకాల్పుల సందర్భంగా చుట్టూ ఉన్న గోడలకు తూటాలు తగిలిన గుర్తులుకూడా యిప్పుడు స్పష్టంగా కొయ్య చట్రాలతో ఏర్పాటు చేయబడ్డాయి

ప్రధాని నెహ్రూ ఉద్బోధ

స్మారక చిహ్నాన్ని ఆవిష్కరించాల్సిందిగా రాష్ట్రపతిని ఆహ్వానిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ దేశ స్వాతంత్ర్యం నిలుపుకోడానికై సుహృద్భావ సమైక్యతల అవసరాన్ని యీ స్మారక చిహ్నం తెలుపగలదన్నారు. ఈ అవసరంతో వ్యవహరిస్తే జాతీయ సమైక్యతకై స్వల్ప స్వార్థాలను త్రుంచివేయగలిగితే ఏ విదేశీ శక్తులూ మనదేశం వంక కన్నెత్తి చూడజాలదని ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు, అవిభక్త భారత దేశంలో హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రిస్టియన్లు అందరూ ఒక్కుమ్మడిగా ఐక్యతతో పోరాడిన దినాలను యీ స్మారక చిహ్నం స్మృతికి తెస్తుందని శ్రీ నెహ్రూ ప్రస్తావించారు. ఈ పోరాటంలో డయ్యర్ తుపాకి గుండ్లు హిందువులకు ముస్లిములకు తేడా చూపలేదు. ఈనాడు పాకిస్థానీలుగా పరిగణింపబడుతున్న వారికి కూడా యిది స్మారక చిహ్నమే. వారు కూడా వచ్చి యిక్కడ భక్త్యంజలు అర్పించవచ్చు అని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. జలియన్ వాలాబాగ్ సంఘటన విమ్మటనే స్వాతంత్ర్య సమర చరిత్రలో గాంధీ యుగం ప్రారంభమైనందున యీ స్మారక చిహ్నం విశిష్టమైనదన్నారు. శ్రీ నెహ్రూ జలియన్ వాలాబాగ్ సంఘటనల విషయమై విచారణకు కాంగ్రెసు ప్రతినిధిగా పంపబడిన సి. ఆర్. దాస్‌కు కార్యదర్శిగా జలియన్ వాలాబాగ్ దురంతం జరిగిన రెండు నెలలకు ఇక్కడికి వచ్చి ఉన్నట్లు తన ప్రసంగంలో ప్రస్తావించారు.

రాష్ట్రపతి ప్రసాద్ ప్రసంగం

దేశ స్వాతంత్ర్యానికి హిందు ముస్లిం సిక్కు క్రిస్టియను ఎలా ఐకమత్యంతో పోరాడారో స్వాతంత్ర్య పరిరక్షణకు కూడా అలాగే ఐక్యతతో శ్రమించాలని యీస్మారక చిహ్నం ఉద్బోధించగలదని రాష్ట్రపతి డాక్టర్ ప్రసాద్ యీఉదయం ఆవిష్కరణోత్సవ సభలో అన్నారు దేశార్థిక స్వాతంత్ర్య సాధనకిచిహ్నం ప్రోత్సాహజనకం కాగలదన్నారు.

జలియన్ వాలా బాగ్ దురంతములో 379 మంది మరణించడమే కాక 1200 మంది గాయపడ్డారని ప్రస్తావించి రాష్ట్రపతి ఆనాటి సంఘటనను వాతావరణాన్ని విపులపరిచారు.

వీరపత్ని రతన్ దేవికి రాష్ట్రపతి పరామర్శ

జలియన్ వాలాబాగ్ దురంతంలో మరణించిన చౌదరి చజ్జుభగత్ అను వీరుని పత్ని శ్రీమతి రతన్ దేవి (70)ని నేడు రాష్ట్రపతి చూడగోరి వెళ్ళి ఆమెను పరామర్శించారు. భర్త మృతి పిమ్మట నష్టపరిహారంగా అమృతసర్‌లోని బ్రిటిష్ డిప్యూటీ కమిషనర్ ఆమెకు 25 వేల రూపాయల చెక్కు నియ్యగా ఆమె అతని ముఖంమీదనే ఆచెక్కును ముక్కముక్కలుగా చింపివేసింది.

రాష్ట్రపతి నేడామెతో 15 నిమిషాలు మాట్లాడారు.

ఉపనిషత్తుల సందేశ ప్రచారం

కేంద్ర సంస్కృత భాషామండలి సమావేశంలో పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

ఉత్తర దేశపు సంస్కృత పండితులను దక్షిణదేశానికీ, దక్షిణ దేశపు సంస్కృత పండితులను ఉత్తర దేశానికి పంపాలన్న ప్రతిపాదనను రేపు ఎల్లుండి కలకత్తాలో జరిగే కేంద్ర సంస్కృత భాషా మండలి, అరవ సమావేశంలో పరిశీలిస్తారు. ఆ మండలి అధ్యక్షులు శ్రీ ఎమ్. పతంజలి శాస్త్రి యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఉపనిషత్తుల, ప్రబంధాల సందేశాన్ని దేశమంతటా ప్రచారం చేయించేందుకుగాను ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు యీ ప్రతిపాదనను పరిశీలించవలసిందని యీ మండలికి సూచించారు.

సంస్కృత పండితుల జాతీయ రిజిస్టరు గురించీ, హైస్కూళ్ళకు సంస్కృత వాచక పుస్తకాలను గురించీ, స్వచ్ఛంద సంస్కృత భాషా ప్రచార సంస్థలకూ, పండితులకు ఆర్థిక సహాయాన్నిచ్చే విషయాన్ని గురించి కూడా యీ సమావేశంలో చర్చలు సాగుతాయి.

గతవారాంతమునకు రాష్ట్రంలో 266మందికి బాలపక్షవాతం

నెల్లూరు, ఏప్రిల్ 13

నెల్లూరు తాలూకా గ్రామాలలో బాలపక్షవాత రోగము మిక్కిలి వ్యాపించిందని గ్రామాల నుండి యిచటికందిన వార్తలనుబట్టి తెలియుచున్నది గత కొన్నిరోజులలో యిచటి వైద్యాలయాలలో 2 మంది రోగులను చేర్చుకొనుట జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదట యీ వ్యాధి గతమాసంలో విజయవాడలో పొడసూపింది గుంటూరు, మధిర, కొత్తగూడెం ప్రాంతాలకు ఆతర్వాత యీ వ్యాధి వ్యాపించినట్లు తెలిసింది. గతవారాంతమునకు రాష్ట్రమంతటా 266గురు బాలపక్ష వాతమునకు గురిఅయినట్లు యింతవరకందిన సమాచారాలను బట్టి తెలియుచున్నది.

తృతీయ ప్రణాళికలో మరికొన్ని విశ్వవిద్యాలయాలు

స్థాపింపబడగలవని శ్రీమాలి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

కొన్ని రాష్ట్రప్రభుత్వాల నుండి నూతన విశ్వవిద్యాలయాలను స్థాపించు ప్రతిపాదనలు రాగా వాటిని పరిశీలించి తృతీయ ప్రణాళికలో అవసరమగు వీలు కల్పించబడుచున్నదని నేడు లోకసభలో విద్యామంత్రి డా॥ కె ఎల్. శ్రీమాలి వెల్లడించారు.

విశ్వవిద్యాలయ విద్యనభ్యసించకుతూహల పడువారు 10 లక్షలుంటారని, వారందరికి బోధనా సౌకర్యాలు లభింపచేయుటకు 200 విశ్వవిద్యాలయాలుఅవసరమని విశ్వవిద్యాలయాల గ్రాంట్ల కమిషన్ నివేదికలో సూచించిన విషయాన్ని శ్రీ కాళికాసింగ్ మంత్రి దృష్టికితేగా పైవిధంగా చెప్పారు.

విశ్వవిద్యాలయాలలో ప్రవేశ పరీక్షా పద్ధతిని ప్రారంభించు విషయమై గ్రాంట్ల కమిషన్ పరిశీలించుచున్నదని, అందువల్ల వెనకబడిన తరగతులవారు పూర్తిగా వెనకబడి పోతారనుకొనుట పొరపాటని ప్రస్తుతానికి విశ్వవిద్యాలయాలను అధిక సంఖ్యలో ప్రారంభించు ప్రతిపాదన లేదని మంత్రి తెలిపారు.

అధిష్ఠానవర్గమనుమతించినచో మంత్రివర్గవిస్తరణకుసుముఖుడనే

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 13

కాంగ్రెసు అధిష్ఠాన వర్గము అనుమతించినచో మంత్రి వర్గమును విస్తరించుటకు తానిప్పటికీ సుముఖంగానే యున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడిచట వెల్లడించారు-

పర్యటనానంతరము నేడే నగరానికి తిరిగివచ్చి శ్రీ సంజీవయ్యను విలేఖరులు కలిసి మంత్రివర్గమును విస్తరించగూడదని ఆయనకు ప్రధాని ఒక జాబువ్రాశారని భావించ బడుచున్న విషయమై ప్రశ్నించగా ఆ విషయమై నేనేమీ చెప్పదలచుకోలేదని, ప్రస్తుతానికి మౌనం వహించదలచానని, కొంతకాలమువరకు ఎట్టి రాజకీయ చిక్కులలో పడదలచుకోలేదని ఆయన ప్రత్యుత్తరించారు.

"ఇక మంత్రివర్గము విస్తరింప బడనట్లేనా?" అని ఒక విలేఖరి ప్రశ్నించగా కాంగ్రెసు అధిష్ఠానవర్గం అనుమతించిన పక్షంలో తానిప్పటికీ సంసిద్ధంగానే యున్నట్లు శ్రీ సంజీవయ్య సమాధానమిచ్చారు.

మంత్రివర్గ విస్తరణ విషయములో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ శ్రీ సంజీవయ్యకు, ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి వ్రాసినలేఖల్లో వ్యతిరేకత కనబరచినట్లు భావించ బడుచున్నది.

ఈ మాసారంభంలో పై యిద్దరు వాయకులు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను కలిసి తమతమ అభిప్రాయాలను ఆయనకు నివేదించారు ప్రతిధాని లేఖలు రెండురోజుల క్రితమే యిచటికి చేరినవి.

కేంద్ర ఉపమంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప, శ్రీ శ్రీకాంతారెడ్డి ఎం. పి. గత మాసం రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ యిరు వర్గాల మధ్య సామరస్య సాధనకు కృషిచేసినపుడు మంత్రివర్గ విస్తరణ ఉద్దేశం ప్రస్ఫుటమయింది. 12 గురు సభ్యులు గల రాష్ట్ర మంత్రివర్గమును విస్తరించి 16కు పెంచాలని అందు ముగ్గురు బ్రహ్మానందరెడ్డిచే సూచింపబడినవారు, ఒకరు ముఖ్యమంత్రి మరియు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పళ్ళం రాజు కలిసి ఎంపికచేసుకున్నవ్యక్తి వుండాలని ఆ సందర్భంలో అందరూ అనుకున్నారట.

గత సోమవారం శ్రీ బ్రహ్మానందరెడ్డి విలేఖరులతో ముచ్చటిస్తూ యీ విషయంలో ప్రధాని నెహ్రూ సలహ అతరాలా పాటింపబడుచున్నదని ప్రకటించిన సంగతి పాఠకులెరిగినదే.

పాకిస్తాన్‌చే భారతవాయు పరిధి ఉల్లంఘన

గత డిసెంబర్ 15 నుండి ప్రారంభమైందని రక్షణ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

గత డిసెంబర్ 15 నుండి పాకిస్తాన్‌విమానాలు భారతదేశ వాయుపరిధిని ఉల్లంఘించుట ప్రారంభించినవని నేడు లోకసభలో రక్షణ మంత్రి శ్రీ వి.కె కృష్ణమీనన్‌చెప్పారు. 4 పర్యాయాలు జరిగిన ఉల్లంఘనలవిషయమై పాకిస్తాన్‌కు వ్యతిరేకత తెలియజేయబడిందని కూడ ఆయన తెలిపారు మిగతావాటి విషయములో విమానాలను సరిగా గుర్తించజాలనందుకు వ్యతిరేకత తెలుపుటకు వీలులేకపోయిందట.

శ్రీ వి. సి. శుక్లా ప్రశ్నకు సమాధానమిస్తూ యిదే సమయములో పోర్చుగీసు విమానాలు భారతవాయు పరిధిని ఉల్లంఘించిన సందర్భాలేవీ లేవని శ్రీ మీనన్ తెలిపారు.

ఇంతకుముందు పాకిస్తాన్ ఒక భారత విమానాన్ని కూలగొట్టిందని, అలాంటప్పుడు భారతపరిధిని ఉల్లంఘించిన పాకిస్తాన్ విమానాలను ఎందుకు కూలగొట్టలేదని శ్రీ రఘువాహ్‌సింగ్ ప్రశ్నించగా "వాటిని కూలగొడతామనిగాని, కూలగొట్టమనిగాని నేననను. వాయు పరిధులనుల్లంఘించు విమానములనరికట్టుటకుఅన్ని ప్రయత్నాలూ విఫలమగువరకు వాటిని కూలగొట్టుట అంతర్జాతీయ సంప్రదాయము కాదు విమానమును కూలగొట్టు చర్యయుద్ధమునకు నాంది. కనుకనే యీ విషయమై నేను తేలికగా మాట్లాడలేను" అని శ్రీ మీనన్ ప్రత్యుత్తరించారు.

ఉల్లంఘన విషయములో వ్యతిరేకత తెలియ జేయబడింది. పాకిస్తాన్ ప్రభుత్వము వాటిని గమనిస్తుందనుటలో సందేహములేదు

డా॥ రామ్‌సుభాగ్ సింగ్: "వేరే దేశము విమానమును కూల్చుట యుద్ధమునకు నాంది" అని యిప్పుడే మంత్రి సెలవిచ్చారు మరికొద్ది కాలం క్రితము పాకిస్తాన్ భారతవిమానాన్ని కూల్చినపుడు ఎందుకు యుద్ధము ప్రకటించలేదు?

శ్రీ మీనన్: బాధ్యతాయుత దేశం భారతదేశం కనుకనే యుద్ధము ప్రకటించలేదు

పాకిస్తాన్ విమానాలు మన భూభాగముపై ఎంతవరకు వొచ్చుకొని వచ్చాయని. వాటిని ఆటంక పరచుటకు తీసుకున్న చర్యలేవని ప్రశ్నించగా యీ సంవత్సరము జనవరి 6న 4 నుండి 6 విమానాలవరకు భారత పరిధిని ఉల్లంఘించినవని. జనవరి 8న కూడా ఉల్లంఘన జరిగిందని, అవి యెంతవరకు చొచ్చుకొని వచ్చాయో తాను ఖచ్చితముగా చెప్పలేనయినా కొద్ది రోజుల్లో అన్ని వివరాలు తెలియజేస్తానని శ్రీ మీనన్ ప్రత్యుత్తరించారు.

మన నిష్పక్షపాతమైన వ్యతిరేకతలకన్నా వాయుపరిధి ఉల్లంఘనల నరికట్టు మార్గాంతరమేమైన ఉందా అని శ్రీ శుక్లా ప్రశ్నించగా శ్రీ మీనన్ జవాబు చెపుతూ వ్యతిరేకతలు నిష్పక్షపాతమైనవి నేనంగీకరించనన్నారు. "విదేశాలతో సంప్రదించుటకు యిదొక పద్ధతి." అని ఆయన చెప్పారు.

మనము గట్టి చర్య తీసుకున్నా యీ చర్యలు మామతారనుటకు నమ్మకమేమి? అని శ్రీ మీనన్ ప్రశ్నించారు.

పాకిస్తాన్ విమానాలు గూఢచార పనికై తే రాలేదుకదా అని శ్రీ డి.సి. శర్మ అడుగగా అట్టి అనుమానమునకు తావేమీ లేకుండిందని శ్రీ మీనన్ అన్నారు.

మన పరిధిని ఉల్లంఘించిన విమానాల నరికట్టుతామాతు మన కుందని మంత్రి హామీ యివ్వగలరా అని శ్రీ బరుఛ అడిగారు. మంత్రి సమాధానమిస్తూ నేను హామీ యివ్వేదీ, యివ్వనిదీ చెప్పలేనన్నారు.

తగుసవరణలతో ఘోష్ తీర్మానం నెగ్గే అవకాశం

కమ్యూనిస్టుపార్టీ అగ్రత్రయం మధ్య ఎట్టకేలకు ఒప్పందం కుదిరిందట

లుమంబానగర్, ఏప్రిల్ 13

భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభలో ఆమోదించవలసివున్న రాజకీయ తీర్మానాన్ని గురించి గత నాల్గు దినాలుగా సాగుతున్న అసక్తికర వివాదం ననుసిపోయి యిప్పుడు అజయ ఘోష్ ప్రతిపాదించిన ముసాయిదానే కొంతసవరించి సభముదుచదాలికి అజయఘోష్, రణదివే, నంబూద్రిపాద్‌లు ఒప్పందానికి వచ్చారని యీ సాయంత్రం పార్టీ ప్రతినిధి ఒకరు తెలియజేశారు

అతివాద మితవాద విభేదాలవల్ల పార్టీ రాజకీయ తీర్మానానికి పైముగ్గురూ మూడు ముసాయిదాలు ప్రవేశపెట్టడం దానిపై నాల్గు దినాలుగా తర్జన భర్జనలు జరుగుతుండడం ఎల్లరకు తెలిసినదే ఒక పరిస్థితిలో యీ మూడు ముసాయిదాల్లో దేనికయినా ఓటు చేయండని వాటిని ఓటుకు పెట్టాలనికూడా భావించారట. కాని నిన్న రష్యా రోదసీ విజయ వార్త ప్రతినిధుల్లో ఎక్కడలేని ఉత్సాహాన్ని తెచ్చి పెట్టినందున యీ విభేదాలు విస్మరించే వాతావరణం ఏర్పడి తద్వారా ముగ్గురిమధ్య ఒక ఒప్పందం కుదిరినదట.

ఘోష్ నివేదిక సవరింపబడి సారాంశ్య సంఘానికి పంపబడుతుంది అక్కడ అవసరమైన సవరణలు అధికార తీర్మానానికి జరుగుతాయి. అప్పుడు సవరణలు, తీర్మానమూ సభముందుంచుతారు, ఇతర ప్రతినిధులు కూడా సవరణలు చేయవచ్చునట

సవరణలతోకూడినరాజకీయ తీర్మానం రేపు సాయంత్రానికి ఆమోదింపబడుతుందని అనుకుంటున్నారు.

ఈ ఉదయం నిరాయుధీకరణ, నేపాల్, ఆఫ్రికా, గోవా, పుదుచ్చేరి, ప్రపంచశాంతి సంఘతీర్మానాలపై ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదింపబడినట్లు తెలుస్తున్నది

గగారిన్‌తో ఇంటర్వ్యూ:

రోదసి నుండి కనిపించిన భూమిదృశ్యాలు

మాస్కో ఏప్రిల్ 13

అంతరిక్షంలోకి మానవుని పంపి విజయవంతంగా భూమికి రప్పించగలిగిన కృషివల్ల గర్వసూచకంగా నేడు రష్యాఅంతటా విజయోత్సవం వెల్లివిరిసింది ప్రథమ రోదసీ యాత్రికుడు గగారిన్ వల్గా రష్యాలో ఎక్కడో ఒక రహస్య కేంద్రంలోఉండి శాస్త్రజ్ఞులకు తన అనుభవాలు వివరిస్తున్నాడని తెలుస్తున్నది బహుశా రేపు ఆదివారం మాస్కో రెడ్ స్క్వేర్‌లో బహిరంగంగా దర్శనమిస్తాడను కుంటున్నారు.

గగారిన్ భార్య వలెంటైన్ భర్త రాకకోసం ఎదురు తెన్నులు చూస్తున్నది. కొన్ని దినాలక్రితం గగారిన్ ఆమెతో చెప్పకుండానే ఎక్కడికో వెళ్ళిపోయాడు. బహుశా తానుగర్భవతిగా ఉన్నందున అతని ప్రయోగం విషయంచెప్పి తనను నొప్పించకూడదని భర్త భావించాడని వలంటైన్ అనుకుంటున్నది. ఈవేళ గగారిన్‌కు లెక్కలేనన్ని అభినందన సందేశాలు చేరుతున్నాయి.

నేడొక ఇంటర్వ్యూలో గగారిన్ తాను రోదసీ యాత్రి సందర్భంగా చూసిన విశేషాలను ఇలా తెలిపాడు:

"రోదసి నౌకనుండి చూస్తే భూమి మీద పగలుగా ఉన్న భాగమంతా స్పష్టంగానే కనిపించింది. ఖండాలు, సముద్రాలు, దీవులు, పెద్దదీవులు కొండలు ఇవన్నీ తేలికగానే గుర్తుపట్టవీలుగా కనిపించాయి రష్యామీదుగా ఎగురుతున్నప్పుడు సమష్టి నేత్రక్షేత్రాలేవో తెలిశాయి. అంతేకాదు దున్నిన నేల, బంజరుభూమికూడగుర్తుపట్టాను. విమానం నుండిచూసినంత స్పష్టంగా కాకపోయినా ఆ దృశ్యాలకి దీటికి పెద్దతేడాలేదు. ఈసందర్భంగా ప్రథమ పర్యాయం భూమి సంపూర్ణ గోళాకారం చూడగలిగాను. రోదసీ గవ్వారం దృశ్యం మనోహరంగా ఉంది భూగోళంమీద పగటిభాగం రాత్రిభాగం స్పష్టంగా కనిపించాయి. చీకటిభాగం మీద నక్షత్రాలను గమనించాను పగటికి చీకటికి మధ్యతేడా ప్రాంతం భూగోళానికి మధ్యగా సన్నని ఫిలింబెల్టులాగా కనిపించింది. ఈ రోదసీ యాత్రలో కాళ్ళు చేతులు ఇతర శరీరభాగాలు బరువేలేవు. బరువు చేతులు ఉపయోగించి వ్రాశాను, తిన్నాను, త్రాగాను, దస్తూరిమారలేదు. అయితే వ్రాస్తున్న ప్రదేశాన్ని (అట్టగాని మరేదైనాగాని) గట్టిగా పట్టుకోకపోతే తేలియాడుతుంది. అతి చేతుల్లో ఉండదు. అంతరిక్ష నౌకలోంచి చూస్తే భూమిఅంతా ఒక చీకటి సముద్రంవంటి ఆకాశంలో తేలుతున్నట్లుంది."

జలియన్ వాలాబాగ్ మృతవీరులకులోకసభశ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 31

జలియన్ వాలాబాగ్ మృతవీరులకు నేడు లోకసభ శ్రద్ధాంజలి నర్పించింది. సభాధ్యక్షులు శ్రీ అనంతశయనం అయ్యంగార్ సూచనపై 19.9 ఏప్రిల్ 18 న జలియన్ వాలా బాగ్‌లో ఆన్లేయుల తుపాకులకు గురియైన వీరుల సంస్మరణలో సభాసభ్యులందరూ లేనిలుచుని ఒక నిమిషం మౌనము ప్రవహించారు

నేడే ఉ॥ 10-00 నుండి గొప్ప ప్రారంభం

ఈ సంవత్సరం రాష్ట్రపతిచే బంగారు పతకం పొందిన

ఎల్. బి. ఫిలిమ్స్:

అమారాధ

నేడు ఉ॥ 10-0 గం. ప్రత్యేక ప్రదర్శనము.

ఆంధ్రప్రదేశ్ నిర్మించబడిన పూర్తి ఎయిర్ కండిషన్డు థియేటర్

జమరుద్ మహల్

హైద్రాబాదు.

★ ★ ★

ఆటలు: 1-00, 4-00, 9-30 గం.

ప్రవేశ రేట్ల వివరములు:- 2-50, 2-00, 1-30, 0-74.

హెచ్చు తరగతులకు ప్రతిరోజు ఉ॥ 10-00 గం. నుండి 1-00 వరకు మరియు సా॥ 5-00 గం. నుండి 6-00 గం వరకు అడ్వాన్సు బుకింగ్.

స్త్రీలకు అన్ని తరగతులలోను ప్రవేశము కలదు.

గమనిక:- ఎలక్ట్రిసిటీ నిర్బంధములవల్ల మరల తెలియజేయు వరకు సా॥ 6-30 ఆట వుండదు.

కాంప్లిమెంటరీలు చెల్లవు

(Trupix) —అన్నపూర్ణ విడుదల.

బ్రిటన్‌లో హంతకుల సంఖ్య

నానాటికి పెరుగుచున్నదని వెల్లడి

లండన్, ఏప్రిల్ 13

బ్రిటన్‌లో ప్రస్తుతము 18 సంవత్సరములు దాటిన హంతకులకు యివ్వబడుచున్న మరణ దండన 21 సంవత్సరాలు దాటిన వారికి పరిమితం చేయాలని లేబర్ ప్రతిపక్షం ప్రతిపాదించిన తీర్మానమును బ్రిటిష్ ప్రభుత్వం 229 144 ఓట్ల తేడాతో త్రోసివేసింది.

తీర్మానమును త్రోసివేయుటకు ఆర్. ఏ. బట్లర్ కారణాలను వివరిస్తూ 17-21 సంవత్సరాల వయస్సు గలవారే పెక్కుదారుణ హత్యలు చేయుచున్నట్లు వెల్లడించారు. 1957 లో 1,835 వున్న వీరి సంఖ్య 1958 లో 2,094 కు పెరిగిందట. 1959 లో యీ సంఖ్య 2,336 కు పెరిగినట్లు గత సంవత్సర నివేదిక వల్ల వెల్లడి అయినట్లు ఆయన తెల్పారు.

పాకిస్తాన్ నుండి దిగుమతులు

18 రకాల సరుకులకై లైసెన్సులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

ఇండియా-పాకిస్తాన్ ప్రభుత్వాలు 1960 మార్చి 21వ తేదీన కుదుర్చుకున్న వాణిజ్య ఒడంబడికను అనుసరించి. పాకిస్తాన్ నుండి 18 రకాల సరుకులను దిగుమతి చేసుకొనే నిమిత్తం 1961ఏప్రిల్ 1962 మార్చి సంవత్సరానికి లైసెన్సులు మంజూరుచేసేందుకు భారతప్రభుత్వము నిశ్చయించింది.

కాజాపళ్ళు, ముత్యాలు, కోళ్ళు, గుడ్లు, పుస్తకాలు, మాగజైన్లు, గ్రామఫోను రికార్డులు, ఎక్స్‌పోజు చేసిన ఫిల్మ్‌లు, పోకచెక్కలు, మందులు, తమలపాకులు, చేపలు మొదలైనవి దిగుమతికి అనుమతించిన సరుకుల జాబితాలో చేరి ఉన్నాయి.

పాకిస్తాన్‌నుండి దిగుమతి చేసుకునే యీ సరుకులకు భారతదేశపు రూపాయలలో సొమ్ము చెల్లించబడుతుంది. అలా చెల్లించిన సొమ్మును పాకిస్తాన్ ఇతర సర్వీసులోకి మార్చుకోడానికి వీలు ఉండదు.

ఈ సరుకుల విషయంలో మంజూరు చేసే లైసెన్సుల కాలపరిమితి 12 నెలలు. దరఖాస్తులను 1961 మే 31వ తేదీలోగా లైసెన్సింగు అధికారులకు అందజేయవలసి వుంటుంది.

సమష్టి ఇంజినీరింగు సర్వీసుల పరీక్షఫలితాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

ఇండియన్ రైల్వే సర్వీసు ఆఫ్ ఇంజినీర్స్, సెంట్రల్ ఇంజినీరింగు సర్వీసు, మొదటి తరగతి సెంట్రల్ ఇంజినీరింగు సర్వీసు 2వ తరగతి, సైనిక ఇంజినీరింగు సర్వీసు 1వ తరగతి ఉద్యోగాలకు యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ అర్హత కార్యక్రమము ప్రకారము నిర్వహించిన అభ్యర్థితో యీ క్రింది వారున్నారు:

శ్రీ దుప్పూరి సత్యనారాయణ రావు (1451), ఎనమండ్ల వెంకటరత్నంబాబు (489), విశ్వనాథ అప్పలనరసింహం (74), యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషను 1960 ఆగస్టులో జరిపిన సమష్టి ఇంజినీరింగు పరీక్షలో అర్హతకు అధారముగా పైజాబితా తయారు చేయబడింది. యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ నిన్న చేసిన ప్రకటనలో పై వివరాలు తెలియచేయబడ్డాయి.

ఆప్రకటనలో ఇంకా ఇలా వుంది:- ఎలక్ట్రికల్ ఇంజినీరింగుశాఖ, సెంట్రల్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగుసర్వీస్, రెండవ తరగతి. మిలటరీ ఇంజినీరు సర్వీసు, ఒకటవ తరగతి, సిగ్నల్ ఇంజినీరింగుశాఖ, టెలిగ్రాఫ్ ఇంజినీరింగు సర్వీసు మొదటి తరగతి, మెకానికల్ ఇంజినీరింగు అండ్ ట్రాన్సు పోర్టేషనుశాఖ, ఇండియన్ ఆర్డినెన్సు ఫ్యాక్టరీల సర్వీసు, ఒకటవ తరగతి, అసిస్టెంటు ఇంజినీరు (వర్క్సుషాపు). రెండవతరగతి, ఉద్యోగాలకు నిర్ణీత సమయ అభ్యర్థులలో యీ క్రింది వారు ఉన్నారు.

శ్రీ యం వి. సత్యనారాయణ రావు. జి.ఎస్. శ్రీనివాసమూర్తి, వి. పూర్ణచంద్రరావు, టి నారాయణ మూర్తి, ఎం. బి. రామమూర్తి.

అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి రష్యా కృషి చేయాలి

అణుసదస్సులో బ్రిటిష్ ప్రతినిధి విజ్ఞప్తి

జనీవా, ఏప్రిల్ 18

రష్యా ఎట్టి నేర్పుతో, పట్టుదలతో అంతరిక్షాన్ని జయించుటకు కృషిచేసిందో అంతపట్టుదలతో ప్రపంచమంతటా అణ్వస్త్ర పరీక్షల నిషేధించు ఒడంబడికకై యత్నించాలని నిన్న బ్రిటన్ ప్రతినిధి విజ్ఞప్తి చేశారు.

త్రైరాజ్య అణుసదస్సు నిన్నటి సమావేశములో బ్రిటిష్ ప్రతినిధి సర్ మైకేల్ రైట్ మాట్లాడుచూ: రష్యా మొదటి పర్యాయముగా అంతరిక్షంలోకి మానవుని పంపినందుకు ఆదేశాన్ని, ప్రజలను, గగారిన్‌ను అభినందించారు. ఈ అంతరిక్ష విజయము రష్యా దేశపు బలాన్ని, యోచనా శక్తిని, ప్రావీణ్యతను ప్రస్ఫుటము చేస్తుంది. ఈ సమావేశ ముఖ్యోద్దేశమునకు కూడ రష్యా అట్లే కృషి చేయాలని ఆయన కాంక్షించారు.

...—

లింగంపల్లి నృపతుంగ హైస్కూలు భవననిధి సహాయార్థము యీనెల 21న సంస్థ ఆవరణలో ప్రముఖ హిందుస్థానీ సంగీత విద్వాంసులు ప్రొఫెసర్ మల్లికార్జున్ మన్సూర్ గాత్రకచేరి యేర్పాటు చేయబడింది.

స్థిర సం॥ చైత్ర శు॥ పంచమి
సా. 12-54 ఉ.భా. ఉ. 9-10
రా. వ. 7-48 సూ. 10-17
(శాలివాహన శకము: 24-1-1883)
14-4-1961 శుక్రవారము

"ధనము గలవాడు మృత్యువదనమున నున్నట్లు భయము దన చిత్తమునం దనుక్షణ నుల్లలనుడుకును విను శిఖిచోరాది ముఖ్య విషయాపదకున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35289

14 ఏప్రిల్ 1961

శుక్రవారము

చైనా ఆటలు సాగవు

కొద్ది రోజుల క్రిందట ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ గారు చైనా విషయములో భారత ప్రభుత్వము అనాలోచితమైన యెట్టి సాహస కృత్యమునకు తలపడదని ప్రకటించియుండిరి. ప్రధాని ప్రకటనను అపార్థము చేసుకొనిన కొందరు భారతప్రభుత్వము చైనా దురాక్రమణను యెదుర్కొనుటలో తీవ్రమైన చర్యలను తీసుకొనుట లేదని అసంతృప్తిని వెల్లడించినారు. వాస్తవమును విచారించినచో యిట్టి అసంతృప్తికి యెంతమాత్రమును తావులేదని స్పష్టము కాగలదు. మన సరిహద్దుల రక్షణ విషయములో, మన సార్వభౌమాధికారమును సంరక్షించుటలో ప్రధాని శ్రీ జవహర్లాల్ కాని, భారత ప్రభుత్వము కాని యే మాత్రమును యే మరుపాటు కలిగి లేరను సత్యము జగద్విదితము.

ఈ విషయము లోకసభలో రక్షణశాఖ పద్దులపై చర్చను ప్రారంభించుచు రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ కావించిన దీర్ఘమైన ప్రకటనవలన మరింత స్పష్టమయినది. భారత భూభాగము లోనికి చొరపడిపోవాలనే దుష్టబుద్ధిని చైనా దురాక్రమణ దారులు విడిచిపెట్టుకోవలయునని రక్షణ మంత్రి కృష్ణమీనన్ చేసిన హెచ్చరిక దేశభక్తిపూరితులయిన భారతీయులందరికి సంతోషమును కలిగించగలదు. భవిష్యత్తులో చైనీయుల దురాక్రమణను సమర్థవంతముగా యెదుర్కొనుటకు వీలుగా మన సరిహద్దు ప్రాంతాలలో సైనిక బలాల యేర్పాటు జరిగినదని రక్షణమంత్రి తమ ప్రకటనలో తెలిపినారు. ఇక మన సరిహద్దులను దాటి చైనావారు ముందడుగు వేయుట అసాధ్యమని కూడా రక్షణ మంత్రి ఉద్ఘాటించినారు. సామాన్య పరిస్థితులలో మానవుల నివాసమునకు యెంత మాత్రమును సరిపడని మంచు కొండలలో మనసైనికులు నేడు చైనా దురాక్రమణ దారులబారినుండి మన సరిహద్దులను కాపాడుచున్నారు. నేడు మన రక్షణబలాల ప్రథమ కర్తవ్యము దేశ సరిహద్దులను కాపాడుటయని రక్షణమంత్రి నుడివినారు. మన సరిహద్దుల రక్షణ విషయములో గైకొన్న సకలచర్యలను సమర్థించని వారుండరు; రక్షణ మంత్రి వెల్లడించిన అభిప్రాయాలు భారతప్రజలకు మిక్కిలి సంతృప్తి కలిగించగలవని చెప్పవచ్చును.

కొన్ని రోజులనుండి ముఖ్యముగా చైనా దురాక్రమణ జరిగిన నాటినుండి రక్షణశాఖ తీవ్రమైన విమర్శలకు గురిచేయబడుచున్నది. ఈ విమర్శలలో అత్యధిక భాగము ఆధారరహితమైనవి. లోకసభలో కావించిన ప్రకటనలో రక్షణమంత్రి సమర్థవంతముగ ఈ విమర్శలకు జవాబిచ్చినారు. రక్షణశాఖలోని ఉద్యోగుల ప్రమోషన్లు మొదలైన విషయాలను గూర్చి విచారించుటకు ఖచ్చితమైన కొన్ని నిబంధనలు రూపొందించబడియున్నవి. ఆ విషయములో యెట్టి అవకతవకలకును అవకాశము లేదని రక్షణమంత్రి ప్రకటించినారు. స్వాతంత్ర్యము లభించిన మరుక్షణము నుండి నేటి వరకు మన రక్షణ బలాల బాధ్యత రోజు రోజుకు పెరిగిపోవుచున్నవి. నేడు మన రక్షణ బలాలలో నైతికశక్తి, దేశభక్తి, క్రమశిక్షణ యెన్నడును లేనంతగా యున్నవని రక్షణ మంత్రి వాక్రుచ్చినారు. ఇది మిక్కిలి హర్షదాయకమైన విషయము.

భారతదేశ రక్షణ బలాలు గడచిన కొద్ది సంవత్సరాలలో చరిత్రాత్మకమైన విధులను నిర్వర్తించినవి. పాకిస్తాన్, చైనా దేశాల దురాక్రమణలను ప్రతిఘటించుటయే కాక దేశములో శాంతి భద్రతలను కాపాడుటకు, అత్యవసరసమయాల్లో పౌర విధులను నిర్వహించుటకు కృషి సలిపినవి. మన దేశ విదేశాంగవిధానమునకు అనుగుణముగా ప్రపంచ శాంతి స్థాపన కొరకు మనరక్షణ బలాలు అంతర్జాతీయ రంగమున నిర్వహించిన పాత్ర మిక్కిలి ప్రశంసనీయమైనది. కొరియా రంగములో మన రక్షణ బలాలు ప్రారంభము చేసిన శాంతి యాత్ర ఈజిప్టులోని గాజానుండి నేడు కాంగోవరకు కొనసాగినది. దేశ సరిహద్దుల రక్షణలోను, అంతర్జాతీయ విధుల నిర్వహణలోను మన సైనికుల కృషి విజయవంతము కాగలదని ఆశించవచ్చును.

భారత - అమెరికా సంబంధాలు

మాజీరాయబారి బంకర్ ప్రశంస

న్యూయార్క్, ఏప్రిల్ 13

భారత - అమెరికాల సంబంధాలు "ఇప్పుడుఉన్నంత బాగా మరెప్పుడూ లేవని" భారతదేశంలో అమెరికా మాజీ రాయబారి ఎల్స్‌వర్తు బంకర్ ఇక్కడ అన్నారు.

నాలుగు సంవత్సరాలపాటు, భారత, నేపాళ దేశాలలో రాయబార పదవి నిర్వహించిన అనంతరం అమెరికన్ ఎక్స్‌పోర్టు లైనర్ విమానంలో సతీసమేతంగా 10వ తేదీన న్యూయార్క్‌చేరిన శ్రీ బంకర్ పత్రికల వారితో పైవిధంగా అన్నారు. బంకర్ స్థానంలో రాయబారిగా నియుక్తులైన జాన్ కెనెత్ గాల్‌బ్రైత్ ప్రఖ్యాత ఆర్థిక శాస్త్రవేత్త. ఆయన "ది ఎఫ్లుయంట్ సొసైటి" ఇంకా పలు గ్రంథాలు రచించిన వారు ఈ పదవికి నియుక్తులయేవరకూ శ్రీ గాల్‌బ్రైత్ ప్రెసిడెంట్ కెనెడీ సలహాదారుగా పనిచేస్తు ఉన్నారు.

విదేశాంగ శాఖకు నివేదిక సమర్పించటానికి తాను వాషింగ్టన్ పోతున్నానని, శ్రీ బంకర్ చెప్పారు. అదృతన భావిలో తనకేమి కార్యక్రమంలేదనికూడా ఆయన అన్నారు.

మోతీలాల్ నెహ్రూ వ్యాసాలకు బహుమతులు

హైద్రాబాద్, ఏప్రిల్ 18

పండిత మోతీలాల్ నెహ్రూ జీవితమును గురించి ఆయన దేశసేవను గురించి ఉర్దూ, తెలుగు భాషల్లో ఉత్తమ వ్యాసాలకు రు. 100 చొప్పున బహుమతులివ్వడానికి మోతీలాల్ నెహ్రూ శతాబ్ద్యుత్సవ కమిటీ నిర్ణయించింది.

వ్యాసాలు 6 లైఫ్ పేజీలకు మించరాదు. వాటిని ఏప్రిల్ 25 లోగా సియాసత్ పత్రిక సంపాదకుడు శ్రీ అబిదలీఖాన్‌కు పంపాలి.

జవుళి, జనపనార మిల్లులకు అధికంగా అప్పులు

18 పథకాలనుగురించి జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థ పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థ 1959 - 60 లో 18 పథకాలను గురించిన ప్రాథమికపరిశీలన ప్రారంభించిందని ఆ సంస్థ వార్షిక నివేదికలో పేర్కొనబడింది. కేంద్ర పారిశ్రామిక మంత్రి శ్రీ మనూభాయి షా యీ నివేదికను లోక్‌సభకు సమర్పించారు. 1959 జనవరి 1 నుంచి 1960 మార్చి నెలాఖరువరకూ పారిశ్రామిక రంగములో సాధించబడిన ప్రగతి వివరాలు యీ నివేదికలో వున్నాయి జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థ నిర్వహణ నివేదికను కూడా మంత్రి లోకసభకు సమర్పించారు.

దేశంలో పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు గాను భారత ప్రభుత్వము 1954 అక్టోబరులో జాతీయ పారిశ్రామిక అభివృద్ధి సంస్థను నెలకొల్పింది. ఒక కోటి రూ.ల అనుమతించి మూలధనంతో యీసంస్థ నమోదుకాబడింది.

ఈ సంస్థ యీక్రింద పేర్కొన్నపథకాలపై పాథమిక పరిశీలన ప్రారంభించింది. కర్బన రసాయనికాలూ, ఉపోత్పత్తులూ; పైరెటిస్‌నుంచి గంధకం, ముడిఫిల్ము, రెండవ, మూడవ భారీ విద్యుత్సామగ్రి ప్రాజెక్టులూ, ఫౌండ్రీ, ఫోర్జీ, భారీ యంత్ర నిర్మాణ; బొగ్గుగని త్రవ్వకం యంత్రాలు; సులోచనాలు గాజు; భారీ యంత్ర పనిముట్లూ; ముదులూ; అల్యూమినియం సున్నితపరికరాలూ; చెరుకు పిప్పి నుంచి న్యూస్‌ప్రింటు తయారీ

వీటిలో మొదటి తొమ్మిది పథకాలనూ యిదివరకే నికరపరిచి, పబ్లిక్ రంగంలో వివిధ కార్పొరేషన్‌ల ఆధ్వర్యం క్రింద స్థాపించారు. మందులు తయారీకి ఒక కొత్త కంపెనీని త్వరలోనే రిజిస్టరు చేయనున్నారు.

ఫలితాలు సంతృప్తికరముగా లేనందున, చెరుకుపిప్పినుంచి న్యూస్‌ప్రింటు తయారుచేసే పథకాన్ని మానుకోవడమయింది.

పరిశీలనలోనూ, లేదాఅమల్లోనూ వున్న వివిధ పథకాలకు సహాయపడేందుకు సాంకేతిక విషయ సలహాశాఖను యీసంస్థ యీమధ్యనే నెలకొల్పింది. ప్రస్తుతం యీశాఖ సహాయం జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థ, కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక శాఖల ఆధ్వర్యం క్రింద పబ్లిక్ రంగంలో నెలకొల్పే పథకాలకు మాత్రమే లభిస్తుంది.

జవుళి, జనపనార మిల్లులకు అప్పులు

ఆధునికయంత్రాలనుఅమర్చుకునేందుకు జవుళి, జనపనార పరిశ్రమలకు అప్పులు మంజూరు చేసేందుకు ఈసంస్థ కేంద్ర ప్రభుత్వపు ఏజెన్సీగా పనిచేస్తుంది.

మొత్తం రూ. 67.95 కోట్ల అప్పు యివ్వవలసిందని జవుళి, జనపనార మిల్లు వర్గంనుంచి 1961 మార్చి 15 వ తేదీకి యీ సంస్థకు 199 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో యీ సంస్థ 83 దరఖాస్తులపై చర్య తీసుకుని మొత్తం రూ. 19.6 కోట్ల అప్పు మంజూరు చేసింది. 88 దరఖాస్తులను నిరాకరించారు. మరో 18 దరఖాస్తులను పరిశీలిస్తున్నారు.

అద్దెకొనుగోలు పథకం క్రింద, అయిదు దరఖాస్తులపై చర్య తీసుకుని మొత్తం దాదాపు రూ 90 లక్షలఅప్పు మంజూరు చేశారు. రు. 88 లక్షల అప్పును కోరుతూవచ్చిన మరో 4 దరఖాస్తులను పరిశీలిస్తున్నారు.

యంత్ర పరికరాల పరిశ్రమ ఋణ సహాయపథకముక్రింద యీసంస్థ రెండు దరఖాస్తులపై చర్య తీసుకుని మొత్తం రూ 86 లక్షలఅప్పు మంజూరుచేసింది. రూ. 21 లక్షల అప్పు కోరుతూవచ్చిన మరో రెండు దరఖాస్తులు పరిశీలనలో వున్నాయి.

విజయవాడలో రాష్ట్రయువజన కాంగ్రెస్ సమ్మేళనం

శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన

హైద్రాబాద్, ఏప్రిల్ 13

ఆంధ్ర ప్రదేశ్ యువజన కాంగ్రెస్ సమ్మేళనం యీ నెల 25 నుంచి 27 వరకు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన విజయవాడలో జరుగుతుంది శ్రీమతి ఇందిరాగాంధి సమ్మేళనాన్ని ప్రారంభిస్తారు. భారీఎత్తున సమ్మేళనం యేర్పాట్లుచేయబడినవి. "నవభారతి" పత్రికా సంపాదకులు శ్రీ చదలవాడ పిచ్చయ్య అధ్యక్షతన ఒక ఆహ్వాన సంఘం యేర్పాటు చేయబడినది. రాష్ట్ర యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వి.పురుషోత్తమ రెడ్డిజిల్లా తాలూకా యువజన కాంగ్రెసు సంస్థలకు యీ సందర్భములో కొన్నిసూచనలు చేస్తూ ఒక ప్రకటన చేశారు.

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్

ఆంధ్రశాఖ కార్యవర్గం ఎన్నిక

(స్వ. విలేఖరి)

గుంటూరు, ఏప్రిల్ 18

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు (ఆంధ్రశాఖ) కార్యవర్గ ఎన్నికలు జరిగినవి. ఈక్రిందివారు ఎన్నిక అయినారు:

అధ్యక్షులు: శ్రీ వేదుల జగన్నాథరావు, ఉపాధ్యక్షులు: శ్రీ జి వీరాంజనేయశర్మ, కార్యదర్శులు: శ్రీయుతులు కె సత్యనారాయణ, వి. విసుబ్బారావుగారలు. సహాయ కార్యదర్శులు: శ్రీయుతులు కె. హనుమంతప్ప, డి. పెంచ్. సుబ్బారావు. కె. వేంకటస్వామిగారలు. కోశాధికారి: శ్రీ ఎం. చంద్రశేఖరం.

ఇంకను పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక అయినారు.

అధునిక భారతీయ సంస్కృతి స్థాపకుడు

న్యూయార్క్‌లో శ్రీ బుద్ధదేవ్ బోస్ ప్రసంగం

న్యూయార్క్, ఏప్రిల్ 18

మహాకవి, తత్వవేత్త రవీంద్రనాథ్ టాగోరు శతజయంతి ఉత్సవాలను న్యూయార్క్ టాగోరు సొసైటి 2 నెలలపాటు జరుపుతున్నది వీటిలో ఒక భాగముగా ఏర్పాటు చేసిన చలనచిత్ర ప్రసంగ కార్యక్రమములో వందలాది ప్రజలు పాల్గొన్నారు.

జాదవ్‌పూర్ యూనివర్సిటీలో ఉపమాన సాహిత్య శాఖాధిపతి డా॥ బుద్ధదేవ్ బోస్ శనివారము రాత్రి జరిగిన కార్యక్రమములో "అధునిక భారతీయ సంస్కృతి సంస్థాపకుడు" గా టాగోరును అభివర్ణించారు. టాగోరు రచన ఆధారముగా నిర్మింపబడిన చలనచిత్రము "కాబూలీవాలా"ను పరిచయము చేశారు.

ఇక్కడజరిగే ఈ కార్యక్రమమూ, అమెరికాలో మరికొన్ని చోట్ల జరిగే శత వార్షికోత్సవాలను ప్రస్తావించి, ఇటీవలి సంవత్సరాల్లో టాగోరు, ఆయన భావాలపట్ల అమెరికన్లకు శ్రద్ధాసక్తులు అభివృద్ధి చెందుతున్నవన్నారు.

"టాగోరు రచనల మూలముగా భారత దేశాన్ని గురించి తెలుసుకోవాలని ఈనాడు అనేక మంది అమెరికన్లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు" అన్నారాయన.

"న్యూయార్క్ యూనివర్సిటీలో ప్రస్తుతము నేను బోధిస్తున్న విద్యలో పాశ్చాత్య పశ్చిమాలను కలిపే సేతువులాంటి వ్యక్తుల్లో టాగోరు పరమ శ్రేష్ఠుడని నొక్కి చెప్పాను. ఆయన లిబరల్ హ్యూమనిస్టు; ఇండియాలోని ఏ ఒక్క తరహాకు ఆయన చెందడు" అని డా॥ బోస్ చెప్పారు

న్యూయార్క్‌లో టాగోరు శతజయంతి సందర్భములో ఈ మాసములో జరగబోయే ముఖ్య కార్యక్రమాలు ఇవి:

ఏప్రిల్ 18 వ తేదీన, ఆసియా హౌస్ ప్రత్యేక సమావేశములో కాస్టన్ యూనివర్సిటీకి చెందిన అమీయ చక్రవర్తి "మహా మేధావి టాగోరు"ను గురించి ప్రసంగిస్తారు.

రాకీఫెల్లర్ ఫౌండేషన్‌కు చెందిన చాడ్‌బర్న్ గిల్ పాట్రిక్ కూడా ఉపన్యసిస్తారు.

ఆ మరునాడు ఏప్రిల్ 19 వ తేదీ సాయంత్రము న్యూయార్క్ నగరములో టౌన్ హాల్‌లో జరిగే "టోహోర్ టాగోర్" కార్యక్రమములో ప్రఖ్యాత అమెరికన్ రాజకీయ ఫ్రాస్టు ప్రభృతి ప్రముఖులు పాల్గొంటారు. టాగోరు అమెరికా సందర్శించినప్పుడు శ్రీ ఫ్రాస్టుకు ఆయన స్వయంగా పరిచయము కలిగింది

ఆసియాఖండము ప్రసంగించే వారిలో ఆసియా సొసైటి ప్రెసిడెంటు మూడవజాన్ డి. రాకీఫెల్లర్, సాటర్‌డే రివ్యూ ఎడిటర్, నార్మన్ కజిన్స్ వంటి ప్రముఖులు కూడా ఉన్నారు.

...—

సోవియట్‌లో టాగోరు చలనచిత్ర నిర్మాణం

మాస్కో, ఏప్రిల్ 13

రవీంద్రనాథ్ టాగోర్ శతజయంత్యుత్సవ సందర్భముగా మాస్కోలో ఆయన జీవితాన్ని చిత్రించే ఒక చలనచిత్రము తయారు చేయబడింది.

ఈ చిత్రం చాలా వరకు ఆయన మాతృ దేశములోనే తీయబడింది. చిత్ర నిర్మాణము టాగోరు స్వహస్తములో ఉన్న గ్రంథాలను, ఆయన నూనె చిత్రాలను, డాక్యుమెంటరీలను ఉపయోగించుకొన్నారు.

చైనా-భారత సరిహద్దు వివాదం

భారతదేశమునకు దక్షిణ వియత్నాం సంపూర్ణ సహకారం

సైగాన్, ఏప్రిల్ 13

చైనా-భారత సరిహద్దు వివాద విషయంలో దక్షిణ వియత్నాం భారత దేశమునకు సంపూర్ణ సహకార మిస్తుందని దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్ గోదిన్‌దియమ్ నిన్న హామీ యిచ్చారు. అయితే భారతదేశం మాత్రం ఈ విషయంలో తన నిర్ణయమును మార్చుకోకూడదని ఆయన కాంక్షించారు. గత ఆదివారపు వియత్నాం రివల్లిక్ ఎన్నికలను తిలకించిన ప్రెస్ ట్రస్టు విలేఖరితో ముచ్చటిస్తూ ఆయన పైవిధంగా చెప్పారు.

భారతదేశం దక్షిణ వియత్నాంకు వివిధ రంగాలలో సహాయపడవచ్చునని ప్రత్యేకంగా శాస్త్రీయ, ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో తోడ్పడాలని, భారతదేశము యీ విషయాలలో పెక్కుమంది ప్రవీణులను కలిగి యున్నందున యీ రంగాలలో తన దేశం ఎదుర్కొనుచున్న చిక్కుల విషయంలో సలహాలు యివ్వవచ్చునని ప్రెసిడెంట్ సూచించారు

కమ్యూనిస్టుల నెదుర్కొనుటేకాక తన ప్రభుత్వం వచ్చే 5 సంవత్సరాలలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో శ్రద్ధ వహించగలదని ప్రెసిడెంట్ చెప్పారు ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో పెక్కుటెక్స్‌టైల్ మిల్లులు, పంచదార ఫ్యాక్టరీలు, ఎరువుల ఫ్యాక్టరీలు నెలకొల్పు సంకల్పించినట్లు ఆయన వెల్లడించారు.

దక్షిణ వియత్నాం ఆర్థికాభ్యున్నతిని సాధించుతలంపుతో విదేశీ సహాయాన్ని, ఋణాన్ని ఆహ్వానిస్తుందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించబడుతుందని ప్రెసిడెంట్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పరిశ్రమల లైసెన్సులు

కేంద్ర ప్రభుత్వంచే మంజూరు

హైద్రాబాద్, ఏప్రిల్ 18

రాష్ట్రంలో కొత్తగా సిమెంట్, చక్కెర ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి ప్రైవేట్ పారిశ్రామికులు లైసెన్సులకై ప్రభుత్వానికి పెట్టుకొన్న దరఖాస్తులు కేంద్ర ప్రభుత్వానికి పంపటం జరిగింది.

ఈరాష్ట్రంలో భారీపరిశ్రమలు నెలకొల్పడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లైసెన్సులను యిచ్చింది. ఈ లైసెన్సులు సైకిల్ విడిభాగాలు మొదలైన వస్తువులుఉత్పత్తి చక్కెర, వస్త్రముల యంత్రాలు మొదలైనవాటికి సంబంధించిన పరిశ్రమలకు చెందినవి.

స్టాన్వీక్ చే రు. 19 కోట్ల విదేశీ మారకం గడింపు

బొంబాయి, ఏప్రిల్ 13

మోటారు స్పిరిట్, ఇంధనపు చమురు ఎగుమతుల నుండి బొంబాయిలోని స్టాన్వాక్ నూనె శుద్ధికర్మాగారం గత 6 సంవత్సరాలలో రు. 19 కోట్లకు పైబడి విదేశీ మారక ద్రవ్యాన్ని గడించిందని స్టాండర్డ్ వాక్యుమ్ ఆయిల్ కంపెనీ నిన్న ప్రకటించింది.

దేశములో వినియోగించుకొనుటకు క్రూడ్ ఆయిల్‌ను భారతదేశములోనే పరిశుద్ధిచేసి మిగుల్చుకొన్న విదేశీ మారక ద్రవ్యము కాకపై మొత్తము గడించినట్లు స్టాన్వాక్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

క్రూడ్ ఆయిల్ దిగుమతులు మొదలగు వాటికి చెల్లుబాటుపోగా విదేశీ మారకం రు. 6.65 కోట్లు వున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొనినది

పరిశుద్ధి కర్మాగారం 1954 లో ప్రారంభింపబడింది. అప్పటి నుంచి 1959 వరకు విదేశీమారక సంపాదన, లాభము రు 7.92 కోట్లకు పైమన్నదని అందు తెలుపబడింది.

క్రూడాయిలు డబ్బాలు ప్రేలి 4 గురు పిల్లల మృతి

పూనిక్, ఏప్రిల్ 13

నిన్న ఇచటి ఒక స్థానిక నూనె మిల్లు ఆవరణలో క్రూడాయిల్ డబ్బాలు ప్రేలుటవల్ల 4 గురు పిల్లలు మరణించారు

ప్రేలుడు సంభవించినపుడు పిల్లలు మిల్లు ఆవరణలో ఆడుకొనుచుండిరట. సమీపవాసులలోనున్న 8 మందిపుడు కూడ యీ ప్రేడదుకు గురియై చనిపోయాయని కూడా తెలిసింది. ప్రేలుడునకు కారణమేమో యింతవరకూ తెలియలేదు.

కాంగ్రెస్‌వారు పొరపాట్లను సరిదిద్దుకోవాలి

గుంటూరు యువజన కాంగ్రెస్ సభలో మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి ఉద్బోధ

గుంటూరు, ఏప్రిల్ 13

"కాంగ్రెసులో పొరపాట్లులేవనీ, తప్పులులేవనీ నేననను; ఉన్నవి లేకపోలేదు. కాని సహృదయతతో అంగీకరించాలి. అంతేగాక వానిని సరిదిద్దుకొని పశ్చాత్తప్తులై వ్యవహరించాలి. వ్యక్తి స్వార్థం కోసం సంఘ భవిష్యత్తును నాశనం చేయరాదు" అని శ్రీ కల్లూరి చంద్రమౌళి, దేవాదాయ శాఖామంత్రి గుంటూరు జిల్లా యువజన కాంగ్రెసు మహాసభల కధ్యక్షత వహిస్తూ అన్నారు.

25 మంది ప్రతినిధులు, వెయ్యి మందికిపైగా ప్రేక్షకులు సభనలంకరించారు. తెనాలి మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఆలపాటి వేంకట్రామయ్య ఎం.ఎల్ ఏ. ఆహ్వాన సంఘాధ్యక్షుడు స్వాగత వచనాలు పలికారు.

యువకలోకం భారతదేశ భవిష్యత్తును తీర్చిదిద్దటంలో వహించవలసిన పాత్రను, భారత ప్రధాని జాతీయ, అంతర్జాతీయ రంగాలలో గడించిన గౌరవ ప్రతిష్ఠలను, గుంటూరు జిల్లా స్వాతంత్ర్యసమరంలో వహించిన వీరోచిత పాత్రను శ్రీ ఆలపాటి వేంకట్రామయ్య ఎం. ఎల్. ఏ. క్లుప్తంగా వివరించారు.

శ్రీగాదె వేంకటరెడ్డి (ప్రధానకార్యదర్శి) యువజన కాంగ్రెసు చరిత్రను తెలియచేశారు. శ్రీనివాలాశ్రీరామమూర్తి, శ్రీయుతులు తెలవాడ గోపాలరెడ్డి నందా, నీలం సంజీవరెడ్డి ప్రభృతుల సందేశాలను చదివారు.

ప్రముఖ సినిమా నటకులు శ్రీ కె. జగ్గయ్య మాట్లాడుచూ, దేశంలోని ప్రస్తుత సంక్షోభిత వాతావరణం దృష్ట్యా, ఉన్నవివిధ సమస్యలదృష్ట్యా, కాంగ్రెసు మహా సంస్థలో ఏర్పడిన అనైక్యత కారణంగా యువకలోకం ఈనాడు కార్యరంగంలోకి దుమికి, వెనుకటికన్నా ఎక్కువ బాధ్యతను వహించి పనిచేయాలని అన్నారు.

"ఒకవైపు కాంగ్రెసు సంస్థను పటిష్ఠము చేయటానికి, కాంగ్రెసు సిద్ధాంతాలను, ఆశయాలను ప్రచారంచేయాలి. వేరొక వైపు కాంగ్రెసు ప్రభుత్వాలు చేసిన, చేస్తున్న బ్రహ్మాండమైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియచేయాలి. ఈ రెండు రకాల కార్యక్రమ నిర్వహణంవల్ల యువకలోకం దేశానికెంతయినా సేవచేయగలదనటం సత్యదూరంగాదు."

తీర్మానాలు చేసినందువల్ల ఏం ప్రయోజనం ఉండదని, దానినిఅమలు జరుగునట్లు చూడాలనీ. అపుడే ఈ వార్షిక సభల సార్థకత వ్యక్తంకాగలదని శ్రీ కె. జగ్గయ్య అన్నారు.

శ్రీమంతెన వేంకట్రాజు ఎం.ఎల్ ఏ. మాట్లాడుచూ, కాంగ్రెసు అవలంబిస్తున్న సామ్యవాద మార్గం న్యాయమైనదనీ, ధర్మమైనదనీ, దానిమీద నమ్మకముంచి అదిసక్రమంగాఅమలు జరుగునట్లు చూడాలని అన్నారు

మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి గారు మాట్లాడుచూ, కాంగ్రెసులో బాల కాంగ్రెసు అనీ, యువక కాంగ్రెసు అనీ, వృద్ధ కాంగ్రెసు అనీ లేవనీ, అది ఒక బ్రహ్మాండమైన దేశీయ సంస్థఅనీ, జాతీయ సంస్థఅనీ అన్నారు.

"అది ఒక గంగాప్రవాహంవంటిది అందులోకి అనేక రకాల కాలవలు, మురికి కాల్వలు గూడా ప్రవహిస్తుంటవి అవి గంగా వాహినిలో కల్వగానే వానికి ఒక రకమైన జీవం, పవిత్రత వస్తవి కాంగ్రెసు ఒక పవిత్రమైన సంస్థ; ఒక సజీవమైన సంస్థ" అని అన్నారు మంత్రి శ్రీ కె. చంద్రమౌళిగారు.

వ్యక్తి స్వార్థం కోసం సంస్థను బలిచేయటం క్షమించరానిదనీ, వ్యక్తిగత వ్యక్

కాలిన గాయాల కర్ల
యువతి దుర్మరణం

మెదక్, ఏప్రిల్ 18

గత వారంలో ఒక యువతి యిక్కడ తన యింటిలో వంటపనులు చూచుకొంటున్న సమయంలో అకస్మాత్తుగా కట్టుకొన్న దుస్తులకు నిప్పంటుకొన్నందున ఆమె గాయాలకు గురియైన కారణాన మృత్యువాతపడింది

SYLVEX
INSULATED WIRES
వి.ఐ.ఆర్ & సి.టి.ఎస్
సిల్‌వెక్స్ కేబుల్ కంపెనె
బొంబాయివారిచే తయారు చేయబడినవి.
సోల్ ఏజంట్లు
New India Trading Corporation
Kerawala Building
Lohar Chawl
BOMBAY-2.

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

శనివారం, ఏప్రిల్ 15

406.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ 6-40 భక్తిసంగీతం 7.00 తె-వా. 7-15 విజయవాడవలె 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 బృందగానం 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 "వనితావాణి" 1-30 లలితసంగీత్ 1-50 తె-వా. 2-00 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉ-వా. 2-30 వాద్య సంగీత్ 2-80 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

8-45 బాలానందం. 4-15 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 నగరవాణి. కన్యాకుమారి, సంగీత రూపకం. రచన: యామిజాల పద్మనాభస్వామి 7-00 తె-వా, 7-15 విలయ విద్యాంసుడు 7-30 ప్రసంగము 7-40 ప్రసంగము (హిం-దీ) 7 50 లోకల ఉత్తరాంకు జవాబులు 8-00 ఆంగ్లప్రసంగం, 8-30 రేడియో న్యూస్‌రీల్ 8 4 విరామ సంగీతం 8-45 నేటి ప్రసంగము 9-00 అం-వా 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, బిస్మిల్లాఖాన్. బృందం (ఢిల్లీ నుండి రిలే). 11-000 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైద్రాబాద్ ఎ వలె. 8-45 ప్రసార సమాప్తి.

80.96 మీ (9720 కిలోసై)

మ: 12-30 హైద్రాబాద్ ఎ వలె. 2-10 వయొలిన్: నిలయ విద్యాంసుడు 2-20 హైదరాబాద్ ఎ వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

8-45 హైదరాబాద్ ఎ వలె 4.15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎ వలె. 6-15గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 7-40 ప్రాదేశిక్ మరాఠీ 7-50 హైదరాబాద్ ఎ వలె 9-15 శాతయ్య సంపారం, వాటిక: రచన: ఎన్. రాఘవరావు 9-30 హైద్రాబాద్ ఎ వలె. 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు, 6-40 భక్తిసంగీతం. శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం. 7-00 తె-వా, 7-15 వి. సీతామహాలక్ష్మి: వయొలిన్ 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 3-30 ప్రసార సమాప్తి

మ: 12-30 కార్మికుల కార్యక్రమము. 1-00 "వనితావాణి" స్త్రీల కార్యక్రమము 1-30 శాస్త్రీయ సంగీతం 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు. 3-00 ప్రసార సమాప్తి.

సా: 6 00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 తెలుగులో దేవీంద్రుడు ప్రసంగము, అమరేంద్ర 7-40 ఫిల్మ్ సంగీతం 8-00 వి. సీతామహాలక్ష్మి: వీణ 8-30 రేడియో న్యూస్ రీల్ 8.40 లలిత సంగీతం 9-00 అం-వా, 9-15 నాటిక 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, బిస్మిల్లాఖాన్, బృందం (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

కె. ఆర్. కృష్ణయ్య బెట్టికి మధిర వైశ్య హాస్టల్‌లో సన్మానం

వరంగల్, ఏప్రిల్ 18

ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ కె ఆర్. కృష్ణయ్యబెట్టికి మధిర వైశ్య హాస్టల్ యీనెలలో సన్మానంచేసింది. హైదరాబాదులో అతిథిగృహం నిర్మించుటకు 500 రూపాయలు వర్తును విరాళమును ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులకి మధిర వైశ్య సంఘం తరఫున అందచేయబడినది.

సన్మానసభలో శ్రీ కె. వి. గుప్త. శ్రీ టి. ఆదికేశ్వర గుప్త ప్రసంగించారు. శ్రీకృష్ణయ్యబెట్టి గౌరవార్థం శ్రీ పి పురుషోత్తం విందుచేశారు

ఇబ్రాహింపట్టణం స్థానిక విద్యాసంస్థల వార్షికోత్సవము

ఇబ్రాహిం పట్టణం, ఏప్రిల్ 12

ఏప్రిల్ 10, 1931న స్థానిక విద్యాసంస్థల వార్షికోత్సవము జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ డా. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ఎం. ఎల్. ఏ. అధ్యక్షతన అతి వైభవముగా జరిగినది. అధికార అనధికార పుర ప్రజలు విద్యార్థులు [illegible]

ఉదయం 8 గంటలకు స్థానిక పాఠశాలల విద్యార్థులచే ప్రభాత ఫేరీ జరుపబడెను. పిమ్మట ఆయా పాఠశాలల ఆవరణలలో ప్రధానోపాధ్యాయులచే పతాకారోహణము జరుపబడినది. విద్యార్థులు జనగణమన ఆలాపించుచు పతాకవందనము సలిపిరి. తదుపరి విద్యార్థినీ విద్యార్థులు వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు మరియు వివిధరకముల ఆటలపోటీలలో ఉత్సాహముతో పాల్గొని తమ కళానైపుణ్యమును ప్రదర్శించిరి.

సాయంకాలం స్థానిక కమ్యూనిటీ హాలు ఆవరణలో బహిరంగ సమావేశము జరిగినది. ఆ సమావేశమునకు జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ డా. ఎం ఎస్. లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించిరి ఉన్నత పాఠశాల కమిటి అధ్యక్షులు శ్రీ బి రామారావు తమ స్వాగతోపన్యాసములో కమిటీచే నిర్వహింప బడుచున్న ఉన్నత పాఠశాల పుట్టుపూర్వోత్తరాలను సంగ్రహముగా సమీక్షించుచు ఈ ఉన్నత పాఠశాలను ప్రభుత్వం తమ నిర్వహణలోకి తీసికొన వలసినదిగా విజ్ఞప్తి చేసిరి. పిమ్మట ఉన్నతపాఠశాల కార్యదర్శి శ్రీ అరుట్ల రామచంద్రాచార్యులు తమ వార్షికనివేదికలో ఉన్నత పాఠశాల విద్యా మరియు పాఠ్యేతర కార్యక్రమాలను, ఆదాయవ్యయములను వివరించుచు శాలా భవనాలు మిగుల శిథిలావస్థలో నుండుటచే విద్యార్థుల ఫీసు చెల్లించుటలో ఎంత ఇబ్బంది పాలగుచున్నారో తాము స్వానుభవముగా గమనించుట తటస్థించుచున్నది కావున ఈ పాఠశాలను బహుళార్థ సాధకోన్నత పాఠశాలగా మార్చి జిల్లాపరిషత్తు నిర్వహణలోకి తీసికొను అవశ్యకత ఎంతయైనా కలదని వివరముగా విన్నవించిరి తదనంతరం మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. గణపతి రావు కాలికల మాధ్యమికపాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కేసియా ప్రాథమిక పాఠశాల పతమున శ్రీ పండరినాథ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ సంపాదితమ తమతమ పాఠశాలల వార్షిక నివేదికలను చదివి వినిపించిరి శ్రీ ఎం. శంకరయ్య ప్యాగశాంతి అను స్వవిరచిత పద్యములతో స్వాగతము పలికిరి. ఉన్నత పాఠశాల విద్యార్థి శ్రీ కాయి రెడ్డి కమిటి మరియు ఉపాధ్యాయుల కృషికి కృతజ్ఞతలు తెలిపిరి.

పరిషదధ్యక్షులు శ్రీ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య తమ అధ్యక్షోపన్యాసములో ఉన్నత పాఠశాలను జిల్లా పరిషత్తు నిర్వహణలోకి తీసికొనవలసినదిగా పాఠశాల కమిటీ అధ్యక్షకార్యదర్శులు ఏకగ్రీవముగా కోరినకోరిక కాలూకా ప్రజల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆమోదయోగ్య మగుటవలన వారి కోరికను త్రోసిరాలేనియు ఈ సంవత్సరము తొమ్మిదవ తరగతిని జిల్లా పరిషత్తు నిర్వహణలోకి తీసికొనుటకు ఏలాటి అభ్యంతరం గాని నిబంధనలు గాని లేవనియు కాని మూడు తరగతులు అనగా 9, 10, 11 తరగతులు ఒకే మారు ఈ సంవత్సరమే జిల్లా పరిషత్తు నిర్వహణలోకి తీసికొనే పక్షములో మాత్రం అందులకుగల నిబంధనల ప్రకారం 8 వేల రూప్యములను ప్రభుత్వమునకు చెల్లించవలసి యుంటుందని యు. ప్రతినిబంధనను పూర్తిచేసినచో మొత్తం పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలగా రూపొందించుటకు తాము సిద్ధముగా నున్నామని ప్రజల హర్షాతిరేకముల మధ్య ప్రకటించిరి

సమితి అధ్యక్షులు శ్రీ ఎన్ అనంత రెడ్డి బి. ఎస్. సి. వివిధ రంగములలో పాల్గొని ఉత్తములుగా నెగ్గిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు, యోగ్యతా పత్రములు పంపిణీచేశారు

స్థానిక వివిధ పాఠశాలలనుండి ప్రదర్శింప బడిన నాటికలు నృత్యములు మున్నగు సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. శేషాచార్యులు కృతజ్ఞతాభివందనములతో ఉత్సవ సమావేశ కార్యక్రమము ముగిసినది.

వృద్ధులు, అశక్తులకు వైతులకు ప్రత్యేకగృహాలు

మాస్కో, ఏప్రిల్ 18

ఏ కారణాలవల్ల నయినా తమ కుటుంబాల్లో సౌఖ్యాంతముగ జీవితం గడపటానికి వీల్లు లేకపోయినట్లయితే అలాంటి వైతులకోసం మాస్కో, తులా, కుర్స్క్ మండలాల్లో ప్రత్యేక గృహాలు యీ సంవత్సరం నిర్మింపబడుతున్నాయని రష్యన్ సామాన్య సాంఘిక భద్రతాశాఖ మంత్రి తెలియజేశారు.

గుంటూరు జిల్లాలో లఘుపరిశ్రమల మంత్రి పర్యటన

గుంటూరు ఏప్రిల్ 18

రాష్ట్ర లఘుపరిశ్రమలు [illegible] మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఈ నెల 7 వ తేదీలలో గుంటూరు జిల్లాలో పర్యటించారు.

వీరాలలో మంత్రికి స్థానిక పురపాలక సంఘం పౌరసన్మానం జరిపింది. పశువ తేదిన ఆయన ఈపురు పాలెంలో స్థానిక చేనేత పనివారల సహకార సంఘాన్ని, సంరాయతీ బోర్డు కార్యాలయాన్ని, చేత పనివారల కాలనీని సందర్శించారు. అక్కడ రాజకీయ వాదుల సమావేశంలో కూడా ఆయన ప్రసంగించారు.

తరువాత శ్రీ లక్ష్మణ్, పేరాల చేత పనివారల సహకార సంఘం, చీరాల చేత పనివారల సహకార సంఘం, అసియా రుమాళ్ళ చేత పనివారల సహకార సంఘం, బోస్‌నగర్ చేత పనివారల సహకార సంఘం, అండ్రాపేట చేత పనివారల సహకార సంఘం, చీరాల సహకార నూలు మిల్లు (నిర్మాణంలోనున్నాయి) లను సందర్శించి చీరాలలో పిల్లల పార్కుకు ప్రారంభోత్సవం చేశారు ఆ రోజు సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ లక్ష్మణ్ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని సాధించడానికి తీవ్రముగా కృషి జరగాలన్నారు ఆ రాత్రి వాడరేవులో వున్నారు మరునాడు గుంటూరు వెళ్ళి, గాంధీ పార్కులో జరుగుతున్న గుంటూరు జిల్లా యువజన కాంగ్రెసు ప్రథమ సమావేశం అనాటి కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా కలెక్టరు కార్యాలయంలో జరిగిన జిల్లా పరిషత్తు పరిశ్రమల స్థాయీ సంఘ సహకార స్థాయీ సంఘం సమష్టి సమావేశంలోనూ, జిల్లాలో మద్యనిషేధం అమలుకు సంబంధించిన విషయంపై అవధికాసులు, సాంఘిక కార్యకర్తలు హాజరయిన సమావేశంలోనూ పాల్గొన్నారు డాక్టరు కె. బి యస్. రావు నడుపుతున్న జనతా కళాశాలను కూడా మంత్రి సందర్శించారు

అనాటి సాయంత్రం, జిల్లా యువజన కాంగ్రెసు ఆధ్వర్యాన జరిపిన క్రీడా కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు.

స్వయం సహాయంలో స్థాపించబోతున్న పారిశ్రామిక వాడకు తెచ్చిన పారిశ్రామిక నేత్తలను కలుసుకుని, లఘుపరిశ్రమల వ్యాప్తికి సంబంధించిన సమస్యల గురించి చర్చించారు. రాత్రికి శ్రీ బాపూజీ గుంటూరు పారిశ్రామిక నేత్తలు విందును యేర్పాటు జేశారు.

ఆతరువాత శ్రీ లక్ష్మణ్ బాపూజీ గుంటూరు నుండి బయలుదేరి ఏప్రిల్ 9 వ తేదీ ఉదయం హైదరాబాదు చేరుకున్నారు

ముదిరాజ్ కార్యకర్తల సమావేశము

మెదక్, ఏప్రిల్ 18

ఆంధ్రప్రదేశ్‌లో 45 లక్షల మంది ముదిరాజ్‌లున్నారు అన్న రకాలలోను చాలా వెనుకబడి వున్నారు కనుక ప్రజలు ప్రభుత్వము వారికి సహాయము చేయుటకు ముందుకు రావాలి అని అఖిల భారత ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ ఇక్కడ విజ్ఞప్తి చేశారు. యీగ్రామంలో యీ నెల 9 న జరిగిన ముదిరాజ్ కార్యకర్తల సమ్మేళనములో ఆయన ప్రసంగిస్తూ సింగరేలు సేకరించిన యి వ్వడు చాల తక్కువ మొత్తములను సంపాయిస్తున్నారని వారి జీతాలు తృప్తికరంగా పెరగాలని చెబుతూ వెనుకబడిన తరగతులవారు ఐకమత్యతో వ్యవహరించాలన్నారు.

నందలాల్ బోసు, జమినీరాయ్ లకు లలిత కళా అకాడమీ సన్మానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

లలిత కళా అకాడమీకి చెందిన ఇద్దరు పెద్దలు-ఆచార్య నందలాల్ బోసు, శ్రీ జమినీరాయ్‌లకు శాంతి నికేతన్ కలకత్తాలో జరిగే బహిరంగ సభలలో లలిత కళా అకాడమి సన్మానం చేయనున్నది.

ఏప్రిల్ 14వ తేదీ శాంతి కేంద్రంలో జరిగే సభలో శ్రీ నందలాల్ బోసుకు ఒక తామ్ర పాత్రను, అంగవస్త్రాన్ని అకాడమి బహూకరిస్తుంది. ఏప్రిల్ 16 వ తేదీన కలకత్తాలో శ్రీ జమినీ రాయ్‌కి కూడా అట్టి బహూకృతులే లభిస్తాయి

ఈ రెండు సమావేశాలకు లలిత కళా అకాడమి అధ్యక్షులు శ్రీ మెహెర్ చంద్ ఖన్నా అధ్యక్షత వహిస్తారు.

నగర వార్తలు

హజరత్ అంజాద్ రచనలు నాలుగు భాషలలో ప్రచురణ

ఇంటర్నేషనల్ బయోగ్రఫీ సొసైటీ ఇటీవల మృతి చెందిన ప్రముఖ ఉర్దూ రచయిత (కవి) హజరత్ అంజాద్ రచనలను నాలుగు భాషలలో ప్రచురించుటకు ఆలోచిస్తున్నది.

సొసైటీ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎం. జిలానీ సొసైటీ బోర్డు సమావేశములో యీ ప్రతిపాదనను చర్చకు పెడతారని తెలుస్తున్నది

బాలాగంజ్‌లో ఆంజనేయ జయంతి

శ్రీ కాశీ విశ్వనాథ్ మందిరము బాలాగంజ్‌లో 1 ఏప్రిల్ నుండి 10 ఏప్రిల్ వరకు ఆంజనేయ జయంతి మహోత్సవము జయప్రదముగా జరిగినది. ఈ ఉత్సవములో అనేకమంది స్త్రీ పురుషులు పాల్గొన్నారు. ఈ సందర్భమున భజనలు హరికథలు యేర్పాటు చేయబడినవి. పెక్కుమంది భక్తులు కార్యక్రమాల్లో పాల్గొని వాటిని విజయవంతం చేశారు.

బర్మాలో సాంకేతిక విద్యాసంస్థ నిర్మాణం

మాస్కో, ఏప్రిల్ 18

సోవియట్ వాస్తుశిల్పులు తయారు చేసిన డిజైను ననుసరించి బర్మాలో నిర్మింపబడినట్టి సాంకేతిక విద్యా సంస్థలో ఒక వెయ్యి రెండువందల మంది విద్యార్థులు చదువుకొన గలుగుతారని "ఎకనామిక్ న్యూస్ ఆఫ్ ఇండియా" పత్రిక వ్రాసింది. రంగూన్‌లో నిర్మింపబడినట్టి యీ సాంకేతిక విద్యా సంస్థ బర్మాయూనియన్ అంతట్లోకి పెద్దదిగా ఉంటున్నది.

ఈ విద్యా సంస్థలోని కుర్చీలు, టేబుళ్ళు అన్నీ అత్యాధునికమైన వైద్య పరికరాలతోనూ, అధ్యయన సాధనాలతోనూ, యేర్పాటు చేయబడి ఉన్నాయి ఇవన్నీ సోవియట్ దేశ యంత్రాంగాలలోనే తయారయ్యాయి. ఈ విద్యా సంస్థ స్థాపన విషయంలో మాస్కో విద్యా సంస్థల ఉపాధ్యాయులు చాలా సహాయం చేశారు.

రంగూన్‌లో యీ విద్యాసంస్థను పవిత్రస్నేహ విద్యా సంస్థ అని పిలుస్తున్నారు ఇనుము, ఉక్కు, రసాయనిక, జవుళి, ఆహార పరిశ్రమలకు కావలసిన సాంకేతికనిపుణులకు ఇంజినీర్లకు యీ విద్యా సంస్థలో శిక్షణ యివ్వబడుతుంది.

మాస్కోలోని మెండలియేవ్ రసాయనిక- సాంకేతిక విద్యా సంస్థలో శిక్షణనుపొంది రంగూన్ సాంకేతిక విద్యాసంస్థలో పని చేయబోతున్న మాంగ్ హ్లామియాన్ యీ విధంగా అన్నారు. "సోవియట్ దేశములో శిక్షణ పొందటం వల్ల నాకు చాలా లాభం కలిగింది. ఇక్కడ నాకు ఇంజినీరింగులో మంచి శిక్షణ లభించింది".

సిలోనుకు భారతీయ టూరిజం ప్రవీణుడు

కొలంబో, ఏప్రిల్ 18

కొలంబో ప్రణాళిక సాంకేతిక సహాయ పథకంక్రింద భారత దేశము నుండి ఒకటూరిజం ప్రవీణుని అందవలసిందిగా సిలోన్ ప్రభుత్వం కోరినట్లు తెలిసింది

సిలోన్‌లో టూరిజంను అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే పై సహకారము అభ్యర్థించబడింది.

వెండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య సిద్ధంబర్ బజారు ఫోన్ నెం.4890.

హైద్రాబాద్, ఏప్రిల్ 12

బంగారం	148 00
ఆభరణ నీపులు	148-25
వెండి	96-00
వెండి 100 తు.	286-00
చిల్లర	2-40

100 వ సంయుక్త రోజు!
జిస్దేశ్ మేగంగాబహతీహై
సంగీతం: శంకర్ జైకిషన్.

తా: రాజ్‌కపూర్, నర్గిస్, ప్రాణ్, చంచల్, లలితాపవార్,
దిల్‌షాద్-హైద్రాబాదు. & మినర్వా-సికింద్రాబాదు.
8 ఆటలు: 2-30, 6-00, 9-8 8 ఆటలు: 2-30, 6-15, 9-45
5 వ రోజు
ప్రకాశ్-గుల్బర్గా. దీపక్ లాతూర్. లిబర్టీ-వాంకిడి.
ముందుగా సీట్లు బుక్ చేసుకోండి.
(Nima) —దిల్‌షాద్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

విజయవంతమైన 5 వ వారం
జెమినీ వారి
ఘుంఘట్
(హిందీ)
తా: వీరాదాయ్, ఆపాపరేజ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయ్యలాల్, మినో ముంతాజ్.
బసంత్ అజంతా
హైద్రాబాద్ (కాచిగూడ బస్‌స్టాప్‌వద్ద) సికింద్రాబాద్
నేడు 8 ఆటలు: 3-30, 6-30, 9-30. నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-15.
బసంత్ టాకీస్‌లో ఆటలసమయాల్లో ఉన్నతతరగతులకు అభ్యర్థులు.
(Bahar)

4 వ సంయుక్త వారము!

లలితకళానికేతన్
భక్త జయదేవ
తా: అంజలీదేవి, నాగేశ్వరరావు, రేలంగి, పి. ఎస్. ఆర్. సంధ్య తదితరులు.
దర్శకత్వం: రామారావు సంగీతం: రాజేశ్వరరావు
సాగర్ హైద్రాబాద్ అలంకార్ సికింద్రాబాద్ రామా వరంగల్
ఆటలు: 2-30, 6-0, 9-30. ఆటలు: 8-00, 6-15, 9-30.
(Trupix —విజయ విడుదల.

జంట నగరములలో 4 వ సంయుక్త వారము!
శ్రావ్యమైన పాటలు, సొంపైన నృత్యములతో ప్రేక్షకుల నానందపరచును.
జార్ ప్రొడక్షన్స్:
రేష్మి రుమాల్

తా: సకిల, మనోజ్, కమల్ కపూర్, పద్మి, మారుతి, శివరాజ్, కె. యస్. సింగ్
ప్రభాత్ హైద్రాబాద్ ప్యారడైజ్ (బ్లాక్ అండ్ వైట్) సికింద్రాబాద్
శుక్ర, శని, ఆది 8 ఆటలు: 3-30, 6-30, మరి [illegible] 9-30
మూవీస్ (ప్రయివేట్) లిమిటెడ్ విడుదల

హైద్రాబాద్ ఏజన్సీస్ ప్రయివేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం- 6-3-658, సోమాజిగూడ, హైద్రాబాద్- (ఆం. ప్ర.) 10-4-1961.
1956 కంపెనీల చట్టపు 412 సెక్షన్‌కు సంబంధించిన
ప్రకటన
హైద్రాబాద్ ఏజన్సీస్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలో శ్రీమతి మనోరమ విల్లాకు గల సమానవాటాలు నెం. 495 మరియు 105 లను శ్రీ కె. విల్లా మరియు మెర్స్: జయంత్ ఇన్‌వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ప్రయివేట్ లిమిటెడ్ వారిపేర్లకు మార్పు చేయుటకు అనుమతికొరకు 1956 కంపెనీలచట్టపు 843 సెక్షనులో కోరబడిన ప్రకారం కేంద్రప్రభుత్వమునకు కంపెనీచే దరఖాస్తు తయారుచేయబడుచున్నదని యీ కంపెనీ మరియు మేనేజ్డ్ కంపెనీల సభ్యులకు ఇందుమూలమున తెలియచేయడమైనది.
హైద్రాబాద్ ఏజన్సీస్ ప్రయివేట్ లిమిటెడ్
పి. ఎల్. భండారి
కార్యదర్శి.

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాదు డివిజన్
టెండరు నోటీసు
నెం. 60/60/1885/E A. C. తేది: 10-4-61
దిగువ సదహరించిన పనుల నిర్వహించుటకుగాను హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్, చీఫ్ ఇంజినీర్ లోకల్ అథారిటీస్ మరియు పబ్లిక్ హెల్త్, హౌసింగ్‌బోర్డు నెం 1 లో రిజిస్టరయిన యున్న కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి:

పని పేరు	కంట్రాక్టు మొత్తం	డిపాజిట్ చేయవలసిన మొత్తం
1. అరయ్య నగర్‌లోని మున్సిపల్ గ్రంథాలయ భవనమును విస్తరించుట.	18,800-00	888-00
2. మహాత్మాగాంధీరోడ్‌లో పోలీస్ బాక్స్‌కు ఎదుటగల కాలువ వద్ద మెయిన్ క్రైస్ పైప్ రోడ్ తెరవుటకుగాను కాలిబాటగా ఆర్. సి. సి. స్లాబ్ వేయుట.	5,800-00	188-00
3. న్యూ పోయిగూడాలో 6" అండర్ గ్రౌండ్ సీర్స్ నిర్మాణం.	4,865-00	122-00

గమనిక:- 1. ప్రతి టెండరు ఫారమునకు రు. 1/- చెల్లించిన యీ కార్యాలయమునుండి పొందవచ్చును.
2. వివరములుగల ప్లానులు, స్పెసిఫికేషనులు, కంట్రాక్టు నిబంధనలు యీ కార్యాలయములో ఉ: 10 30 నుండి సా: 5-00 గంటల మధ్యన పొందవచ్చును
3. టెండర్లు అడిషనల్ సిటీ ఇంజినీర్‌కే 19-4-1961 మధ్యాహ్నము 1-00 గం: వరకు తీసుకోబడును.
4. టెండరు ఫారములు 18-4-61 వరకు అమ్మబడును.
అడిషనల్ కమిషనర్ తరపున,
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము.
హైవేస్ శాఖ టెండరు ప్రకటన
పబ్లిక్ వర్క్స్ శాఖలో నమోదు కాబడిన కంట్రాక్టర్ల వద్ద నుండి సీలువేయబడిన టెండర్లను ఈ క్రింద సదహరించబడిన పనికి కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని వివరము	కంట్రాక్టు మొత్తం పుజ్జాయింపు	కంట్రాక్టు విధము	ప్రథమ ధరావతు సొమ్ము	పని పూర్తి చేయు కాలము	టెండరు పత్రముల యొక్క ధర
1.	హైద్రాబాద్ నగరములో పబ్లిక్ గార్డన్సు ఆవరణలోకల రోడ్లను మెటల్లింగ్, బ్లాక్ టాపింగు మరియు సీల్ కోటింగ్ చేయుటకు.	రూ. 1,09,000/-	శ.2 పీసువర్కు	రూ. 2,725/-	పదు నెలలు	రూ నపై 11-22

గమనిక
టెండర్లను తేది. 5-5-1961 న సాయంకాలము 3-30 గంటల వరకు ఈ క్రింద సంతకమెనర్చిన అధికారికే స్వీకరింపబడును మరియు అదే దినము 4-0 గంటలకు విప్పబడును. టెండరు పత్రములను షెడ్యూలు రేట్లు స్పెసిఫికేషనులతో సహా కార్యాలయము పనిచేయు సమయములందు తేది. 20-4-1961 నుండి 2-5-1961 వరకు (ఈ రెండు దినములతో సహా) పై వివరింపబడిన ధరను చెల్లించినచో అమ్మబడును. అదాయపు పన్నును పూర్తిగా కట్టినట్లు పథకములను అందజేయగల కంట్రాక్టర్లకు మాత్రమే టెండర్లను పై పనికి పంపబడుతాయి కాబట్టి పైనిని ఎం. డి. ఎస్. ఎస్. మరియు ఐ. ఆర్ సి. స్పెసిఫికేషన్ల ననుసరించి నిర్వహించవలెను. టెండరు పత్రముపై సంతకం చేసిన తేదినుండి పనినంతా ఏడు నెలలలోగా పూర్తి చేయవలెను. (టెండరు తేదియే మార్కౌటు తేదిగా పరిగణింపబడును.)
అట్టి ప్రథమ ధరావత్తు సొమ్మును శ్రీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పి డబ్ల్యు. డి. రోడ్సు డివిజన్ హైద్రాబాద్ వారి పేర బ్రాంచిలో జమకట్ట వలెను.
సం: టి. వీర్నాధరావ్,
సూపరింటెండింగు ఇంజినీరు. పి డబ్ల్యు. డి. హెడ్‌క్వార్టర్సు సర్కిల్, రెడ్‌హిల్స్, హైద్రాబాద్. (స.)

నేడే సా॥ 3-30 నుండి

ప్రారంభం

ఉత్తమ వినోదచిత్రము మరియు కడుపుబ్బ నవ్వుపుట్టించుచిత్రం

జానీవాకర్ మీకు వినోదమును కలిగించుటకు

తెరపైకి వస్తున్నాడు.

కళాదర్పణ్స్:

రిక్షావాల

తా: జానీవాకర్, అనితాగుహ, రాధాకిషన్, కుల్‌దీప్, జగ్‌దేవ్, మిహోమురాత్.

దర్శకత్వం: శంకర్ మెహత. సంగీతం. ఎస్. దత్తా.

అశోక్ మనోహర్

హైద్రాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.

(TRUPIX) —మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

ఆదయ్య స్మారకోన్నత పాఠశాల టీచర్ల దుస్థితి

రెండు మాసాల నుండి జీతాలు ఇవ్వడం లేదని శ్రీ వి. పి. రాఘవాచారి ప్రకటన

హైదరాబాదు, ఏప్రిల్ 18

శాసన మండలి సభ్యులు శ్రీ వి. పి. రాఘవాచార్యులు ఈ దిగువ పత్రికా ప్రకటన గావించుచున్నారు:

"ఆదయ్య మెమోరియల్ హైస్కూల్ సికింద్రాబాదు, ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతాలు ఇవ్వటములేదు. కారణము డబ్బు లేకపోవటమేనని అంటున్నారట ఈ పాఠశాలకు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వారు ఏటా 60 వేలు గ్రాంటు రూపములో యిస్తున్నారు. ఈ డబ్బు పాఠశాలకు ఖర్చుకు చాలటము లేదు. ప్రతి ఏడు ఫిబ్రవరి నెల వచ్చేసరికి ఈ 60 వేలు ఖర్చయిపోతున్నది. మళ్ళీ గ్రాంటు విడుదల అయితే తప్ప డబ్బు రాదు. బడ్జెటు మంజూరై గ్రాంట్లు విడుదల కావడానికి ఏప్రిల్, మే నెలల దాకా పడుతుంది గతంలో కూడా ముఖ్యంగా ఫిబ్రవరి, మార్చి మాసాలలో, డబ్బు కొరవడినప్పుడు బ్యాంకులో నిలువ ఉన్న పాఠశాల నిధుల నుండి తీసి ఉపాధ్యాయులకు జీతాలివ్వటము, మరునటి సంవత్సరపు గ్రాంటు విడుదల కాగానే ఆ డబ్బు మళ్ళీ పాఠశాల నిధిలో జమకట్టటము జరుగుతూ వచ్చింది. కాని ఈ ఏడు అలా జరుగలేదు ఈ పాఠశాలా నిర్వహణకొక పాలకవర్గ మున్నది. దీని అధ్యక్షులు విద్యాశాఖకు చెందిన హైదరాబాదు ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టరు. జీతాలు పగైరాలకై డబ్బు బ్యాంకు నుండి తీసియిచ్చేది ఈ డిప్యూటీ డైరెక్టరే. ఏ కారణం చేతనో ఈసారి ఈ డిప్యూటీ డైరెక్టరుగారు ఉపాధ్యాయుల జీతాలకై డబ్బు ఇవ్వక, ఏదో ట్రైనింగుకు వెళ్ళిపోయినారట. ఆయన స్థానంలో ప్రస్తుతము పనిచేస్తున్న వారు సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు అనుమతి కోసము వ్రాసిరట- ఫిబ్రవరి దాటింది, మార్చి దాటింది, ఆ అనుమతి ఇంతవరకు రాలేదు. ఇలాంటి అనుమతి పొందేపద్ధతి ఎన్నడూలేదు. అనుమతి పొందాలని నాకు తెలిసినంత మట్టుకు ప్రభుత్వపు ఉత్తర్వులు లేవు. జీతాల బట్వాడాలో ఈ ఆలస్యము బుద్ధిపూర్వకముగా జరిగినట్లు నాయొద్ద సదర్భనలున్నవి. వందలు, వేలు జీతాలు తెచ్చుకొనే అధికారులు, మొదటి తేదీన వేతనము రాకపోతే తల్లిమ్రుగుడేవారు, గొర్రెతోక వంటి జీతాలతో సతమతమౌతున్న ఉపాధ్యాయులు, అంతకంటే హీనస్థితిలో ఉన్న చప్రాసీలు రెండు నెలలుగా ఆ కొద్ది పాటి జీతాలు లేకుంటే ఎలా బ్రతుకుతారో ఆలోచించాలి. వారికి వేరే జీవనభృతి లేదుకదా? ఏవో లేనిపోని సాకులు పెట్టి జీతాలు చెల్లించడంలో ఆలస్యము చేయటము అక్రమం.

ఈ విషయము ఇదివరకే నేను ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. వేళకు వేతనాలు చెల్లించలేని ఏ పాలకవర్గానికైనా, పాఠశాలలు నిర్వహించే టట్టి, ఉపాధ్యాయుల నుండి పదవీనుకునేటట్టి, నైతికాధికారం ఉండదు. కనుక ఇప్పటికైనా ఆలస్యము చేయక వెంటనే ఈ పాఠశాల ఉద్యోగ బృందానికి ఫిబ్రవరి, మార్చి నెలల వేతనాలు చెల్లించవలసిందనీ, ఈ రెండు నెలల వేతనాలు చెల్లించడములో ఎందుకాలస్యము జరిగిందో విచారణ జరిపించవలసిందని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

——

హైదరాబాదు పిల్లల సహాయ సంస్థ (చిల్డ్రెన్స్ ఎయిడ్ సొసైటీ) కు నిధులను సేకరించుటకు మే 2 వ తేదీ సాయంత్రం గోపామహాల్ స్టేడియంలో "పోలీసు టాటూ" నిర్వహించబడుతుంది.

మధ్యతరగతుల వారికి

మధ్యరకపు ఇళ్లు

1. గన్‌ఫౌండ్రీవద్ద 500 చ॥ గజముల స్థలములో నిర్మించబడిన ఇల్లు నెలకు రు. 200/- అద్దె వచ్చునది. ధర రూ 36,000/-

2. హిమాయత్‌నగర్‌లో 68 చ॥ గజములలో గల ఇల్లు నెల రూ. 45,000/- ఖాళీగావున్నది.

3 హిమాయత్‌నగర్‌లో 800 చ॥ గజాలలో గల ఇల్లు అంచనా ఖరీదు రూ. 35,000/-

సంప్రదించండి:

సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్.
హిమాయత్ నగర్.
లిబర్టీరోడ్, హైద్రాబాద్.

(Bahar)

లీగల్ నోటీసు

సికింద్రాబాద్ సిటీసివిల్ కోర్టు మొదటిఅసిస్టెంట్ జడ్జీ కోర్టులో

ఓ.ఎస్. నెం 27 ఆఫ్ 1961

బెక్‌గం చెన్నయ్య నర్సింహారావు.....వాదులు

మరియు

పొద్దటూరి నీలకంఠం.....ప్రతివాది

మధ్యన

పొద్దటూరి నీలకంఠం, తండ్రిపేరు వాదులకు తెలియదు హిందు. వయస్సు 88 సంవత్సరములు వృత్తి బట్టల వ్యాపారం కరీంనగర్.

పైకేసులో వాదులు ఐజి రు. 3352-2-0లు వసూలు చేసుకొనుటకై నీపైన దావా దఖలుపరచియున్నారు. పైకేసులో నీపేర సమన్లు యివ్వబడి అట్టివి నీకు ముట్టకుండా తిరిగివచ్చియున్నవి కావున అట్టి కేసును 22-4-1961 ఉ॥ 11-0 గం॥ విచారణకొరకు వాయిదా వేయబడియున్నది. అట్టిక్లెయిముకు నీవు వ్యతిరేకి పరచదలచెయెడల నీవు స్వయముగా కాని లేక కౌన్సిల్ ద్వారాకాని పైన పేర్కొనబడిన తేదీన కోర్టుకు హాజరుకావలెను. లేనియెడల అట్టికేసు విచారించి ఎదుటిపక్షముపేర తీర్పు యివ్వబడును.

(ఎమ్ రామమోహన్‌రావు)

వాదుల తరపు కౌన్సిల్.

6 వ సంయుక్త వారం

మానవుని జీవితపు విలువలను అసమానంగా మహోత్కృష్టంగా చిత్రీకరించి, నైతికంగా పతనమైన అభాగ్యులకు నూతనోత్సాహాన్నందించే సాంఘిక చిత్రం

తా॥ నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, గిరిజ, పద్మనాభం.

కమల్ రాజేశ్వర్ శ్రీనివాస్

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—నవయుగ.

21-4-61 (శుక్ర) సా॥ 3-30 గం. విడుదల

శారదా మరియు ఛోటీ బహెన్ నిర్మాతలు సమర్పించు మన్న ఉత్తమ కథా వస్తువు.

ప్రసాద్ ప్రొడక్షన్స్

ససురాల్

తా: రాజేంద్రకుమార్, సరోజాదేవి, మహమూద్, లలితాపవార్, అన్వర్ హుసేన్, శుభాఖోటె, జయశ్రీ గాడ్‌కర్, ధుమల్.

నిర్మాత ప్రసాద్ దర్శకత్వం టి ప్రకాశరావు. సంగీతం శంకర్ జైకిషన్.

రాయల్ హైద్రాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్

(Trupix) ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

నేడు సా॥ 3-30 గం॥ బ్రహ్మాండమైన విడుదల

కన్నుల పండువగొల్పు సన్నివేశములు, అత్యద్భుతసాహస కృత్యములతో మంత్రముగ్ధులజేయు మహోజ్వలగాథా చిత్రము.

ఒ.ఎస్.సి.ఎ.ఆర్. ఫిల్మ్స్

* హెర్క్యులెస్ *

(టెక్నికలర్)

నటవర్గము: స్టీవ్ రీవిస్ (మిస్టర్ యూనివర్స్), సిల్వియాలోసినీ, గియానా మెరియా కేవల్.

లిబర్టీ హైద్రాబాద్

ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

(Trupix) హాన్సపిక్చర్స్ విడుదల

తా: అంజలీదేవి, దేవిక, సంధ్య, బాలాజి, నంబియార్, వీరప్ప, గోపాల్, రాజ్‌కుమారి.

ప్రకాష్—మంగల్‌హాట్. రాహత్—ముషీరాబాదు. చిత్రా—సికింద్రాబాదు. లక్ష్మి—వరంగల్.

నేడు 3 ఆటలు: 2-45, 6-15 మరియు 9-30.

తదుపరి మార్పు:

శ్రీ వెంకటలక్ష్మి టాకీస్- ఖమ్మం. ప్రభాత్- నిజామాబాద్. —పూర్ణా విడుదల

Edited Printed and Published by N. Narotham Reddy ... for the General Publication Ltd Coll... at Printing Press Hyderabad (A. P.)